http://www.agnidharanews.com

# అగ్నిధార

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి

- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చింది
- దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం
- ఆర్ఆర్ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం
- హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

దిల్లీ

హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో 4 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా హైవేల నిర్మాణం చేపడతామన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో - మిగతా3లో

## భారీ వర్షాలున్నాయి.. అప్రమత్తంగా ఉండండి

- మొస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముంది
- అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలి
- అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలి
- రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలి



హైదరాబాద్

తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని కాజ్‌వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు - మిగతా3లో



### ఆ మూడు రాష్ట్రాలపై బీజేపీ నజర్..

- నూతన నియామకాలతో ఎన్నికల వ్యూహం
- భాజపా ఇన్‌ఛార్జిల నియామకం
- పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలు



### వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..!

- అక్టోబర్ 15న దూసుకెళ్లనున్న లగ్జరీ రైలు..!
- దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళ్లు దూసుకెళ్తున్నాయి.
- ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది
- స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయి



## దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం

- పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది
- వారు దేశ ప్రజలను దోచుకున్నారు
- నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది
- మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది
- దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం
- ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్‌టీ సంస్కరణలు అమలయ్యాయి


## బై ఎలక్షన్స్ లేనట్టే



- భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం అనేది జరగనేలేదు
- కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు పరిగణించడానికి లేదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చెబుతున్నారు.
- అయినా సరే.. స్పీకరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉన్నదని రేవంత్ అంటున్నారు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక క్లారిటీ ఇచ్చేశారు. భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం అనేది జరగనేలేదని.. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు పరిగణించడానికి లేదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చెబుతున్నారు. అయినా సరే.. స్పీకరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉన్నదని రేవంత్ అంటున్నారు. ఒకసారి రేవంత్ రెడ్డి.. 'కండువాలు కప్పడం పార్టీ మారినట్టు కాదు' అనే మాటలద్వారా సంకేతాలు స్పష్టంగా ఇచ్చిన తర్వాత.. ఆయన పార్టీకే చెందిన స్పీకరు భిన్నమైన నిర్ణయం తీసుకుంటారని అనుకోవడం భ్రమ. భారత రాష్ట్ర సమితి నాయకులు చెబుతున్నది ఒక్కటే. 'వారు పార్టీ మారారు' అనే సంగతి అందరికీ తెలుసు.. కండువాలు కప్పడం కూడా పార్టీ మారడం కాదు– అంటే జనం నవ్వుతున్నారు– అని వాళ్లు వాదిస్తున్నారు. వాళ్లు పార్టీ మారడం నిజమే కావచ్చు, తాము పార్టీ మారలేదని రేవంత్ రెడ్డి కప్పినవి కాంగ్రెస్ కండువాలు కాదు జాతీయ జెండా రంగులున్న - మిగతా3లో



### హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనం

- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ
- 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది
- దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుంది
- 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం
- తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించాం

## కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. కవిత పంచాయతీ వేరే అంశం

- 'తెలంగాణలో ఏడాది కాలంలో ఎంతో పని చేశాం
- గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది
- సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం
- జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం
- సర్వేల్లో ఎవరు ముందుంటే వారికే టికెట్ దక్కుతుంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



ఢిల్లీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయమని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. సర్వేలో ఎవరు ముందుంటే వారికే సీటు అని క్లారిటీ ఇచ్చారు. కల్వకుంట్ల కవితది ఆస్తుల పంచాయతీ.. ఆమెకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉందని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'తెలంగాణలో ఏడాది కాలంలో ఎంతో పని చేశాం. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది. సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం. జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం. నియోజకవర్గంలో సర్వేలు జరుగుతున్నాయి. సర్వేల్లో ఎవరు ముందుంటే వారికే టికెట్ దక్కుతుంది. అక్టోబర్ నాలుగో తేదీన 22 మంది - మిగతా3లో

# దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం

**బన్స్వారా:** '11 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో పరిస్థితులు ఎలా ఉండేవో మీకు తెలుసు. పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది. వారు దేశ ప్రజలను దోచుకున్నారు. నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది. వారి కోపానికి కారణం కూడా ఇదే. 2017లో మేము జీఎస్టీని తీసుకువచ్చాం. దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం. ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్టీ సంస్కరణలు అమలయ్యాయి. దేశం 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' జరుపుకుంటోంది' అని ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బన్స్వారాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పేర్కొన్నారు. గురువారం రాజస్థాన్‌లో పర్యటించిన ప్రధానిమోదీ రూ.1,22,100 విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'విద్యుత్ ప్రాముఖ్యతను కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదు. 2014లో నాకు సేవ చేసే అవకాశం వచ్చినప్పుడు, దేశంలో 2.5 కోట్ల ఇళ్లకు విద్యుత్



కనెక్షన్ లేదు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా, 18 వేల గ్రామాలలో ఇప్పటికీ విద్యుత్ కనెక్షన్లు లేవు. ప్రధాన నగరాలు గంటల తరబడి విద్యుత్ కోతలను ఎదుర్కొన్నాయి. గ్రామాల్లో 4-5 గంటల విద్యుత్ సరఫరాతో రోజు గడిచేది. 2014లో మా ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చాలని నిర్ణయించుకుంది. భారతదేశంలోని ప్రతి గ్రామానికి విద్యుత్ అందించాం. మేము 2.5 కోట్ల ఇళ్లకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. నవరాత్రులలోని 4వ రోజున మాతా త్రిపుర సుందరి భూమి అయిన బన్స్వారానికి వచ్చే అవకాశం లభించింది. అమ్మవారికి హృదయపూర్వకంగా నమస్కరిస్తున్నాను' అని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం గ్రేటర్ నోయిడాలో ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన-2025ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో జరిగే ఈ మెగా ఈవెంట్ సెప్టెంబర్ 25 నుండి 29 వరకు జరగనుంది. దీనిలో ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక, ఆవిష్కరణలు ప్రదర్శితం కానున్నాయి. అనంతరం ప్రధాని మోదీ రాజస్థాన్‌ను సందర్శించి, బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. పీఎం కుసుమ్ లబ్ధిదారులతో కూడా ఆయన సంభాషించారు. రూ.42,000 కోట్ల విలువైన అణుశక్తి విద్యుత్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఇది దేశంలోని భారీ అణు విద్యుత్ కేంద్రాలలో ఒకటిగా నలిచిపోనుంది.

# వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్!

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళు దూసుకెళ్తున్నాయి. ప్రయాణికుల నుంచి సెమీ హైస్పీడ్ రైళ్లకు ఆదరణ లభిస్తున్నది. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేశాఖ సరికొత్తగా అంతర్జాతీయ సదుపాయాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది. తాజాగా వందే భారత్ స్లీపర్ వెర్షన్‌పై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్ అందించారు. స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు రేక్ డెలివరీల కోసం భారత రైల్వేలు నిరీక్షిస్తున్నాయని.. ఈ క్రమంలో ప్రారంభోత్సవంలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు. ఒకేసారి రెండు స్లీపర్ రైళ్లను ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు. అవి రోజువారీ సేవల కోసం ఉద్దేశించినవని.. రెండు రేక్‌లు సిద్ధంగా ఉండాలన్నారు. రెండో రైలు అక్టోబర్ 15 నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, మెరుగైన భద్రత, ప్రయాణికులకు అనుకూలమైన సౌకర్యాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను రైల్వేశాఖ తీసుకువస్తున్నది. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య రాకపోకలు సాగించనున్నది. ప్రస్తుతం రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి 12నుంచి17 గంటల పడుతుందని.. స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తే 11 గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రోటోటైప్ వందే భారత్ స్లీపర్ రైలు 800 నుంచి 1200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణాల కోసం రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఇందులో 16 నుంచి 20 కోచ్‌లు ఉండనున్నాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు రెండు జనరల్ ఫస్ట్ ఏసీ, సెకండ్, థర్డ్ కాకుండా, రెండు సీటింగ్ కం లగేజీ కోచ్‌లు సైతం ఉంటాయి. రైలులో దాదాపు 820 నుంచి



1200 మంది వరకు ప్రయాణం చేయొచ్చు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంది. భద్రతతో పాటు, స్లీపర్ వెర్షన్‌లో యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, విజువల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మాడ్యులర్ ప్యాంట్రీలు, దివ్యాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్త్‌లు, టాయిలెట్స్ తదితర ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి ఏసీ కోచ్‌లో వేడినీటితో కూడిన షవర్లు సైతం ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాల్లో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరుచనున్నాయి. మధ్యతరగతి కోసం ఉద్దేశించిన రైలని.. ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని గతంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు సౌకర్యవంతమైన, సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వివరించారు. అయితే, వందే భారత్ స్లీపర్ రైలును దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య నడిపేందుకు రైల్వేలు ప్రయత్నాలు చేస్తున్నాయి. న్యూఢిల్లీ-సికింద్రాబాద్, న్యూఢిల్లీ-హౌరా, ఢిల్లీ-పుణే, ముంబయి-ఢిల్లీ నగరాలను కలుపుతూ రైలు నడుపనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పట్నా-ఢిల్లీ మధ్య స్లీపర్ రైలును ప్రారంభించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసింది.

# తేజస్ మార్క్-2కు అమెరికా ఇంజిన్లు లేనట్లేనా?

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్-2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్-414 ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం జోరందుకొంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్ఏతో కలిసి భారత్‌లో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనంలో పేర్కొంది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా..? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్‌కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది. భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌కు ఆధునిక వెర్షన్ మార్క్-2. వాస్తవానికి ఫైటర్ జెట్‌కు ఇంజిన్ కోసం బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది. దీని ప్రకారం జీఈ-414 రకం ఇంజిన్లను భారత్‌లోనే సంయుక్తంగా తయారు చేసేలా సంతకాలు జరిగాయి. కానీ, ఇటీవల ఇరు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు తీవ్రం అయ్యాయి. దీంతో ఇంజిన్ల తయారీపై చర్చలు మందగించాయి. వాయుసేనలో రిటైర్మెంట్‌కు దగ్గరపడిన జాగ్వర్, మిరాజ్-2000 ఫైటర్‌జెట్లను 200 తేజస్‌లతో భర్తీ చేయాలన్నది ప్రణాళిక. పాక్‌తో సైనిక ఘర్షణ తర్వాత వేగంగా తన రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడంపై భారత్ కసరత్తు చేస్తోంది. బ్లూమ్‌బెర్గ్ కథనంపై భారత రక్షణ శాఖ



స్పందించలేదు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ భారత్‌పై ట్రంప్ సర్కారు 25శాతం అదనపు టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాబహార్ పోర్టుకు ఇచ్చిన మినహాయింపులను తొలగించింది. హెచ్-1బీ వీసాల ఫీజును పెంచింది. తాజాగా విమాన ఇంజిన్ల డీల్‌పై నీలి నీడలు కమ్ముకొన్నాయి.

## నికోలస్ సర్కోజీకి అయిదేళ్ల జైలుశిక్ష

**పారిస్:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి అయిదేళ్ల శిక్ష పడింది. పారిస్ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ఆయనకు లక్ష యూరోల జరిమానా కూడా విధించారు. అక్రమ రీతిలో లిబియా నుంచి నిధులు తీసుకున్నట్లు సర్కోజీపై ఆరోపణలు ఉన్నాయి. నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు పారిస్ కోర్టు తన తీర్పులో వెల్లడించింది. లిబియా నేత మొహమ్మద్ గడ్డాఫీ నుంచి



అక్రమంగా నిధులను సేకరించి 2007 దేశాధ్యక్ష ఎన్నికల్లో సర్కోజీ పోటీ చేసి గెలిచినట్లు ఆరోపణలు ఉన్నాయి. %2007 నుంచి 2012 వరకు ఫ్రాన్స్ అధ్యక్షుడిగా సర్కోజీ చేశారు. అయితే అనేక కేసుల్లో సర్కోజీని నిర్దోషిగా తేల్చింది కోర్టు. 2005 నుంచి 2007 మధ్య అవినీతికి పాల్పడిన కేసులో సర్కోజీపై నేరపూరిత కుట్ర అభియోగాలను మోపారు. సర్కోజీ వయసు 70 ఏళ్లు. పారిస్ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఆయన అప్పీల్ చేసే అవకాశం ఉన్నది. తన వయసు దృష్ట్యా షరతులతో విడుదల చేసే అంశాన్ని ప్రస్తావించనున్నారు. ఫ్రాన్స్‌లో దేశాధ్యక్షుడికి శిక్ష పడడం ఇదే మొదటిసారి.

## ఆన్‌లైన్ స్టోర్ నుంచి ఫోన్ ఛార్జర్లు: పహల్గాం ఉగ్రవాదుల కొనుగోళ్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను వాడుకొని తమకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. తాజాగా ఉగ్రమూకకు సాయం చేసిన ఒక ఓవర్ గ్రౌండ్ వర్కర్ (ఓజీడబ్ల్యూ)ను దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకొన్నాయి. అతడి నుంచి కీలక సమాచారం బయటకు వచ్చింది. "ఆపరేషన్ మహాదేవ్ సమయంలో మూడు మొబైల్ ఛార్జర్లను ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి స్వాధీనం చేసుకొన్నాం. ఆ తర్వాత దర్యాప్తులో జరిగిన టెక్నికల్ వెరిఫికేషన్‌లో వీటిల్లో ఒక ఛార్జర్ ఓ ఫోన్‌తో పాటు వచ్చినట్లు గుర్తించాము" అని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. దీనిని ఓ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌పై కొనుగోలు చేసినట్లు గుర్తించామన్నారు. దీనిని స్థానికంగా ఉండే ఇక్బాల్ కంప్యూటర్స్‌కు చెందిన ముసాయిబ్ అహ్మద్ చోపాన్ అనే వ్యక్తి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాత తాను దానిని ఎండీ యూసఫ్ కటారికి విక్రయించినట్లు ముసాయిబ్ అహ్మద్ అంగీకరించాడు. ఇక యూసఫ్‌ను దర్యాప్తు అధికారులు ఇంటరాగేషన్ చేయగా.. తానే డాచిగావ్ అడవుల్లో దాగిన ఉగ్రవాదులకు వాటిని అందజేసినట్లు అంగీకరించాడు. ఈ దాడి కేసులో ఉగ్రవాదులకు అవసరమైన వస్తువులు అందజేసినందుకు జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాకు చెందిన మహ్మద్ యూసఫ్ కటారి(26) అరెస్టు చేశారు.

## ఆ మూడు రాష్ట్రాలపై బీజేపీ నజర్




**ఇంటర్నెట్ డెస్క్:** త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బిహార్‌తోపాటు వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు పార్టీ తరపున భాజపా కీలక నియామకాలు చేపట్టింది. బిహార్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను నియమించింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, ఉత్తర్‌ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యలకు సహాయ ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు అప్పగించింది. సీఆర్ పాటిల్ ప్రస్తుతం భాజపా గుజరాత్ అధ్యక్షుడిగానూ ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను ఇన్‌ఛార్జిగా, త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించింది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుల్లో ఒకరైన బైజయంత్ పాండా తమిళనాడు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. మురళీధర్ మొహోల్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించారు. తమిళనాడులో అన్నాడీఎంకేతో భాజపా జట్టుకట్టిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.

బిహార్‌లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు ఇప్పటికే జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నవంబర్ 22వ తేదీతో రాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో.. నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు మూడు విడతల్లో పోలింగ్ జరగొచ్చని అంచనా వేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. 2020లోనూ మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు.


## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే.. పిల్లల్ని వెళ్లగొట్టొచ్చు



**ఇంటర్నెట్‌డెస్క్:** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడింది. 2023లో ఈ వృద్ధ జంట కుమారుడి నుంచి పోషణ ఖర్చులు, అలాగే తమ ఆస్తులు తమకు చెందేలా చూడాలని కోరుతూ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ట్రైబ్యునల్.. నెలకు రూ.3000 ఇవ్వాలని, అలాగే ముంబయిలోని వారి ఇంటిని ఖాళీ చేయాలని తీర్పునిచ్చింది. అయితే ముంబయి హైకోర్టు ఆ తీర్పును తోసిపుచ్చింది. 2007 చట్టం ప్రకారం ఆ కుమారుడు కూడా సీనియర్ సిటిజన్ కావడంతో అతడిని ఇంటి నుంచి వెళ్లగొట్టేలా ఆదేశాలు ఇచ్చే న్యాయపరిధి దానికి లేదని పేర్కొంది. అయితే హైకోర్టు పరిగణనలోకి తీసుకున్న కారణం తప్పని సుప్రీం అభిప్రాయం వ్యక్తంచేసింది. ట్రైబ్యునల్ తీర్పును సమర్థించింది. నవంబర్ 30లోగా ఆ కుమారుడు ఇంటిని ఖాళీ చేయాలని గడువు ఇచ్చింది. గతంలోనూ కోర్టు ఈ తరహా తీర్పునిచ్చింది. జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ బాధ్యతను విస్మరించిన వారికి కన్నవారి ఆస్తిని పొందే హక్కులేదని తేల్చిచెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన తల్లిదండ్రులు సుప్రీంను ఆశ్రయించారు. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది. తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం.. ఏర్పాటైన ట్రైబ్యునళ్లు... కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది.

## హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనం

హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనమని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఇంధనం ప్రాముఖ్యతను మరోసారి నొక్కి చెప్పారు. ఇంధన భద్రత, ఆర్థిక పోటీతత్వం, పర్యావరణ బాధ్యతకు కీలకమైన స్తంభంగా పేర్కొన్నారు. 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్



హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి చెప్పారు. దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుందని తెలిపారు. బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ను స్వీకరించడం ద్వారా సాధించిన విసయాలపై ఆయన స్పందించారు. 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని.. తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించామన్నారు. అప్పుడు 20శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయన్న ఆయన.. తొలి లక్ష్యాన్ని ఐదునెలల ముందుగానే సాధిస్తే.. రెండో లక్ష్యాన్ని ఆరేళ్ల ముందుగానే సాధించామన్నారు. పానిపట్‌లోని ఇండియన్ ఆయిల్ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, విశాఖపట్నంలో టోక్యో ఎనర్జీ బిడ్‌లను ఉటంకిస్తూ.. భారత్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చులు ఎలా క్రమంగా తగ్గుతున్నాయో మంత్రి వివరించారు. ఇది పెరుగుతున్న పెట్టుబడిదారుల విశ్వాసమని.. సాంకేతిక పరిపక్వతకు సంకేతంగా పేర్కొన్నారు. ఇండియన్ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్.. గ్రీన్ అమ్మోనియా టెండర్లను సైతం హెలెట్ చేశారు. సహజ వాయువు కంటే లాజిస్టికల్ ప్రయోజనాలను బట్టి గ్రీన్ అమ్మోనియాను ముఖ్యమైన ఎగుమతి అవకాశంగా మంత్రి అభివర్ణించారు. కేంద్ర మంత్రివర్గం జనవరి 4, 2023న రూ.19,744 కోట్ల వ్యయంతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ఆమోదించింది. 2030 నాటికి ఏటా ఐదు ఎంఎంటీ గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిలో భారత్‌ను ప్రపంచం కేంద్రంగా మార్చాలన్నది ఈ మిషన్ లక్ష్యం.

# కవితకు స్థానిక సంస్థలకు లింక్



**నిజామాబాద్ :** ఎమ్మెల్యేగాని, ఎంపీగాని, ఎమ్మెల్సీగాని రాజీనామా చేస్తే వేరే కారణాలు ఏమీ లేకపోతే వెంటనే స్పీకర్?, చైర్మన్ ?ఆమోదిస్తారు. ఆరు నెలల్లోగా ఎన్నిక నిర్వహిస్తారు. కాని కేసీఆర్? కూతురు కవితది స్పెషల్? కేసు. ఆమె ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి చాలా కాలమైనా దాన్ని ఇప్పటికీ శాసన మండలి చైర్మన్? గుత్తా సుఖేందర్?రెడ్డి ఆమోదించలేదు. నిన్న మీడియాకు కూడా తన రాజీనామా ఇంకా ఆమోదించలేదని చెప్పింది. తన రాజీనామా ఆమోదించాలని చైర్మన్?ను మళ్లీ కలుస్తానంది.

పార్టీలో ఏర్పడిన విభేదాల కారణంగా కవిత ఈ నెల 3వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసింది. ఆ వెంటనే చైర్మన్ ఫార్మాట్ లో రాజీనామా లేఖను తన అనుచరులతో చైర్మన్ కార్యాలయానికి అందజేసింది. తరువాత కవిత స్వయంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫోన్ చేసి, తన రాజీనామాను ఆమోదించాలని కోరింది. దీనిపై స్పందించిన గుత్తా తాను ప్రస్తుతం అందుబాటులో లేనని తర్వాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. కాని ఇప్పటికీ రాజీనామా ఆమోదం పొందలేదుకవిత రాజీనామాను చైర్మన్ ?ఎందుకు ఆమోదించలేదన్న విషయం చర్చనీయాంశమైంది. ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన కూతురిని ఎలాగైనా చట్టసభకు పంపాలని తండ్రి కేసీఆర్? అనుకున్నాడు. మార్గం అన్వేషిస్తుంటే స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ పదవి ఖాళీగా కనిపించింది. అప్పట్లో అధికారంలో ఉన్న గులాబీ పార్టీ చేతిలోనే స్థానిక సంస్థలు ఉన్నాయి కదా. స్థానిక సంస్థల్లో ఆ పార్టీ హవాయే నడుస్తోంది కదా. అందువల్ల కవిత నిజామాబాద్? స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలవడం చాలా ఈజీగా జరిగిపోయింది.ప్రభుత్వం మారినా ఎమ్మెల్సీలకు ముప్పు ఉండదు కాబట్టి కాంగ్రెసు అధికారంలోకి వచ్చినా కవిత ఎమ్మెల్సీగా కొనసాగింది. బీఆర్ఎస్ తరఫున 2016లో ఎన్నికైన ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పార్టీ ఫిరాయింపు కారణంగా అనర్హత వేటుకు గురయ్యాడు. ఆయన పదవీ కాలం 2022 వరకు ఉంది. అయితే.. ఎన్నికైన తర్వాత ఆయన అనుసరించిన తీరుతో పదవి ఊడిపోయింది. ఆయనకున్న పదవీ కాలానికి అనుగుణంగా ఉప ఎన్నికను నిర్వహించారు. ఆ ఎన్నికలో కవిత గెలిచింది.వాస్తవానికి ఈ ఎన్నిక ప్రక్రియ కరోనా కారణంగా ఆలస్యమైంది. కవిత పదవీ కాలం 2028 జనవరి 4వ తేదీ వరకు ఉంది. ఇక కవిత నిజామాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల ఎమ్మెల్సీ కావడంతో ఆమె రాజీనామా అంశం ఇంకా పెండింగ్ లోనే ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇందుకు కారణం? ప్రస్తుతం జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవులు లేవు కదా. ముందుగా ఆ పదవులకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆ తరువాతే ఎమ్మెల్సీ ఎన్నిక. మండలి చైర్మన్ కవిత రాజీనామాను ఆమోదిస్తే ఆరు నెలల్లో ఆ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించాలిఅయితే స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. ఈ కారణంతోనే కవిత రాజీనామాను ఆమోదించలేదని తెలుస్తోంది. ఇక కవిత నేరుగా చైర్మన్ ను కలిస్తే రాజీనామాను ఆమోదించక తప్పదు అంటున్నారు. ఆమె త్వరలో చైర్మన్?గుత్తా సుఖేందర్?రెడ్డిని కలుస్తానని చెప్పింది. ఆమె కలిస్తే గుత్తా ఆమోదిస్తాడా? లేదా పరిస్థితి వివరించి పెండింగ్?లో పెడతాడా? చూడాలి.

# సిరిసిల్లలో బూమ్ రాంగ్ అవుతోందా




**కరీంనగర్ :** కొంతకాలంగా సిరిసిల్ల కలెక్టర్ మీద భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆయన ఎప్పుడు సిరిసిల్ల వెళ్ళినా సరే.. తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కేటీఆర్ అనుచర వర్గం కూడా ఆ కలెక్టర్ మీద అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో అడ్డగోలుగా అక్రమాలు జరిగాయని.. ఆ అక్రమాలను ప్రస్తుత సిరిసిల్ల కలెక్టర్ బయట పెడుతున్నారని.. రేవంత్ అందుకోసమే ఆయనను సిరిసిల్ల పంపించారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కేటీఆర్ ఏ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. ఆయన అనుచరులు ఏ స్థాయిలో మండిపడినప్పటికీ అక్కడి కలెక్టర్ మాత్రం తన శైలిని మాత్రం మార్చుకోలేదు. వాస్తవానికి కేటీఆర్ అనుచరులు చేసిన అక్రమాలను బయటికి తీసే క్రమంలో ఆయన అదే దూకుడు కొనసాగించి ఉంటే బాగుండేది. కానీ ఓ నిర్వాసితురాలి విషయంలో ఆయన వ్యవహరించిన తీరు ఏకంగా హైకోర్టు దాకా వెళ్ళింది. ఆయనకు మాత్రమే కాదు.. ప్రభుత్వానికి కూడా మొట్టికాయలు పడేలా చేసింది.సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా పనిచేస్తున్నారు. అయితే ఇటీవల ఆయన మిడ్ మానేరు నిర్వాసితురాలు వనభట్ల కవిత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆయనకు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయన పట్టించుకోలేదు. పైగా ఆర్డీవో, ఎమ్మార్వోకు చెప్పి కేసులు నమోదు చేయించారు. దీంతో కవిత మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. అయితే గతంలో ఇదే పిటిషన్ మీద హైకోర్టుకు సందీప్ కుమార్ హాజరయ్యారు. ఆ సమయంలో ఆయన వేసుకున్న డ్రెస్ పట్ల హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కోర్టుకు వచ్చే ప్రొసీడింగ్ తెలియదా.. కోర్టుకు వచ్చే విధానం ఇదేనా అంటూ కలెక్టర్ మీద హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది.కవిత మరొకసారి హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో.. ఈసారి హైకోర్టు న్యాయమూర్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గతంలో బాధితురాలికి పరిహారం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును యధావిధిగా అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వానికి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి హైకోర్టు సూచించింది. అంతేకాదు కలెక్టర్ ను చూస్తే భయం వేస్తోందని.. ఆయన డ్రెస్సింగ్ సెన్స్ బాగోలేదని.. ఇలాంటి వ్యక్తి ప్రజలకు ఎలా సేవ చేస్తారని హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. వాస్తవానికి ఇటీవలి కాలంలో ఒక కలెక్టర్ మీద ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. కేటీఆర్, ఆయన అనుచరులు అక్రమాలు వెలుగులోకి తేవాలని సందీప్ కుమార్ ని పంపిస్తే.. రేవంత్ లక్ష్యం నెరవేరకపోగా.. పైగా హైకోర్టు నుంచి చివాట్లు ఎదురయ్యాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

# అరికెపూడి గాంధీ ఆక్రమణలపై చర్చ



**హైదరాబాద్ :** శేర్లింగంపల్లి నియోజకవర్గంలో గులాబీ పార్టీ గుర్తు మీద 2023 లో జరిగిన ఎన్నికల్లో అరికెపూడి గాంధీ ఎమ్మెల్యేగా గెలిచారు. అంతకుముందు ఎన్నికల కూడా ఆయన విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లోను ఆయన ఎమ్మెల్యేగా గెలుపును సందం చేసుకున్నారు. మొత్తంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ సృష్టించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఆయన తెలుగుదేశం పార్టీ గుర్తు మీద పోటీ చేసి గెలిచారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో 2016లో ఆయన గులాబీ పార్టీలో చేరారు. అప్పట్లో ఆయన చేరికను కెసిఆర్ రాజకీయ పునరేకి కరణ గా పేర్కొన్నారు.ఇక 2023 లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన గాంధీ? ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈయనకు ప్రజాప్రతిల కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. అతడికి ఆ పదవిని ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి తప్పు పట్టింది. ఆ తర్వాత గులాబీ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, గాంధీ మధ్య మాటల యుద్ధం సాగింది. ఒకానొక దశలో ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు పరస్పరం దాడులకు పాల్పడతాం అన్నట్టుగా సంకేతాలు కూడా ఇచ్చారు. ఇరువురికి చెందిన అనుచరులు రచ్చ రచ్చ చేశారు. అప్పట్లో ఈ రెండు వర్గాల మధ్య జరిగిన సంఘటనలు హైదరాబాద్ లో సంచలనం సృష్టించాయి.కాంగ్రెస్ పార్టీకి గాంధీ దగ్గర కావడం వెనుక చాలా కారణాలు ఉన్నాయని అప్పట్లో భారత రాష్ట్ర సమితి ఆరోపించింది. ఇప్పుడిక సరికొత్త విషయాన్ని బయటపెట్టింది. గులాబీ పార్టీ నేత లక్ష్మారెడ్డి కీలక ఆధారాలను సేకరించి ఏకంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో సర్వేనెంబర్ 307 లోని 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని గాంధీకి అక్రమంగా బదిలీ చేశారని లక్ష్మారెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నెంబర్ 307 లో సీలింగ్ కింద ప్రభుత్వ భూమి ఉంది. మిగిలిన ప్రైవేట్ భూమిలో ఇప్పటికే కొంతమంది పూర్తిగా ఇండ్లు నిర్మించుకున్నారు.అక్కడ ఎటువంటి ప్రవేట్ భూమి లేదని.. అయితే తమ పేరు మీద ఉన్న 11 ఎకరాలు ఎప్పుడో అమ్మేసి వెళ్లిపోయిన జాహేద్ బేగం, షేక్ ఇమామ్, ఇషాన్ ఆమీన్ అనే వ్యక్తులను తీసుకొచ్చి.. వారి భూమిని గాంధీ కొన్నట్టుగా చూస్తూ మోసానికి తెర లేపారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. వాస్తవానికి ఆ ముగ్గురి వద్ద ఎటువంటి భూమి లేదని.. అక్రమంగా రిజిస్ట్రేషన్ లు చేయించి 11 ఎకరాల భూమిని స్వాహా చేయడానికి పథకం రూపొందించారని లక్ష్మారెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ 11 ఎకరాల భూమి ప్రభుత్వానికి సంబంధించిందని.. ఇందులో అక్రమంగా చేర్చిన వారి పేర్లను తొలగించాలని.. ఆర్డిఓ సర్టిఫై చేసిన నాలా ప్రొసీడింగ్స్ రద్దు చేయాలని.. ఆ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణానికి చేపడుతున్న ప్రణాళికలను అడ్డుకోవాలని ఆయన కోరారు.. లక్ష్మారెడ్డి హైకోర్టులో వేసిన పిటిషన్ లో ఎమ్మెల్యే గాంధీ, ఆయన భార్య శ్యామల దేవి, కుమార్తె నందిత, ఏడుగురు ప్రవేట్ వ్యక్తులు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, కుత్బుల్లాపూర్ తహసీల్దార్ ను ప్రతివాదులుగా పేర్కొన్నారు.ఈ కేసును విచారించిన ధర్మాసనం భూ బదిలీపై కుత్బుల్లాపూర్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయాలని.. ఒకవేళ ఆయన గనుక స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని పేర్కొంది. ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసే విషయమైతే.. తమ పిటిషన్ వెనక్కి తీసుకుంటామని.. లక్ష్మణ్ రెడ్డి తరఫున న్యాయవాది పేర్కొన్నారు. దానికి న్యాయవాది అనుమతులు జారీ చేస్తూ.. ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో లక్ష్మారెడ్డి కోర్టును ఆశ్రయించే పనిలో ఉన్నారు. ఒకవేళ అదే జరిగితే ఈ భూ వ్యవహారం రాష్ట్రంలో సంచలనంగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది.

## కేటీఆర్ అరెస్ట్ తప్పదు..
## కవిత పంచాయతీ వేరే అంశం

-మొదటిపేజీ తరువాయి

అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపొచ్చు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయతీ. కాంగ్రెస్‌తో కవితకు ఏంటి సంబంధం. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్ రెడ్డిది రెండున్నర ఏళ్ల నుంచి గత ప్రభుత్వం రికార్డు చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియో సంస్థకు గత ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని చెప్పుకొచ్చారు.

## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చిందని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారని అన్నారు. "భూసేకరణ త్వరగా పూర్తిచేస్తే.. ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా అవుతుంది. మెట్రో విస్తరణలో సీఎం వ్యవహారశైలి సమంజసంగా లేదు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని కోరుకునే వ్యక్తుల్లో ముందుంటా. ఆర్ఆర్ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది. మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం.. వారే తేల్చుకోవాలి. మెట్రోకు అన్ని రకాలుగా మా సహకారం ఉంటుంది. కాళేశ్వరంపై సీబీఐ ప్రతిపాదనలు అందాయి. ఆ అంశం పరిశీలనలో ఉంది. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలకు భాజపా భయం పట్టుకుంది. భారత రాష్ట్ర సమితితోనో, కాంగ్రెస్ తోనో కలిసే ప్రసక్తే లేదు. గతంలో ఆ రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాలు నడిపాయి. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం. బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతిచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## భారీ వర్షాలున్నాయి..
## అప్రమత్తంగా ఉండండి

-మొదటిపేజీ తరువాయి

ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## బై ఎలక్షన్స్ లేనట్టే

-మొదటిపేజీ తరువాయి

కండువాలు అని వారు స్పీకరుకు వివరణ ఇచ్చినందువలన ప్రజలు నవ్వడం కూడా నిజమే కావచ్చు.. అంతమాత్రాన సాంకేతికంగా వారి మీద అనర్హత వేయడం సాధ్యం కాదు. ప్రజలు నవ్వడం అనేదే గనుక ప్రామాణికం అయితే, ఇదే ప్రజలు కేసీఆర్ పరిపాలన మొదలైన నాటి నుంచి నవ్వడం అలవాటు చేసుకుని బతుకుతున్నారు.కల్వకుంట్ల చంద్రశేఖర రావు అప్పట్లో అటు తెలుగుదేశంలోనూ ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ ఎమ్మెల్యే లందరినీ ఖాళీ చేయించడమే తన జీవిత ధ్యేయం అన్నట్లుగా విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఒక పార్టీ తరఫున గెలిచి తర్వాత గులాబీ దళంలో చేరిన వారు మంత్రి పదవులు కూడా పుచ్చుకుని అగ్ర నాయకులయ్యారు. తెలంగాణ ప్రజలకు ఇలాంటి అనైతిక రాజకీయాలను చూసి నవ్వే అలవాటు ఉంటే గనుక, వారు అప్పట్లోనే పగలబడినవి ఉండాలి. అప్పట్లో ఎంత మాత్రం నవ్వుకున్నారో మనకి తెలియదు. ఇప్పుడు జగదీశ్ రెడ్డి తదితర బిఆర్ఎస్ నాయకులు ఆశపడినంత మాత్రాన మళ్ళీ నవ్వుతారని గ్యారెంటీ కూడా లేదుసాంకేతికంగా గమనిస్తే బిఆర్ఎస్ తరఫున గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఎంపీ ఎన్నికలలో కూడా పోటీ చేసిన దానం నాగేందర్ కు తప్ప మరెవ్వరికీ కూడా అనర్హత వేటుపడే భయం లేదు అని అనుకోవచ్చు. రాబోయే మూడేళ్ల పాటు కూడా ఎమ్మెల్యేలు ఫిరాయించారు అని నిందలు వేసుకుంటూ గడపడమే తప్ప భారత రాష్ట్ర సమితి చేయగలిగింది మరి ఏమీ లేదు అని కూడా విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

**దానం తప్ప మిగిలిన వారు సేఫేనా**

నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత.. ఆ ఎమ్మెల్యేలకు స్పీకరు నోటీసులు ఇచ్చి విచారించి, వివరణలు తీసుకోవడం జరిగింది. తాము పార్టీ మారలేదని, సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రిని కలిసినప్పుడు.. ఆయన జాతీయజెండా రంగులను పోలిన కండువాను మాత్రమే కప్పారని వారు వివరణ ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ భారాస వాళ్లు కూడా తమ వాదనలు, తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో మళ్లీ కంప్లయింటు చేశారు. కానీ.. స్పీకరు తన విచక్షణాధికారాన్ని బట్టి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంది. అయితే.. దానం నాగేందర్ కు మినహా మిగిలిన ఎమ్మెల్యేలకు పదవులకు పెద్ద ప్రమాదం ఉండకపోవచ్చునని పలువురు అంచనా వేస్తున్నారు.ఎమ్మెల్యేలు కాంగ్రెసు పార్టీ వారిగా మారిపోయి ఉండవచ్చు. కానీ.. క్రియాశీల సభ్యత్వం వంటి ఆధారం వచ్చిన తర్వాత తప్ప.. వారిని కార్నర్ చేయడం సాధ్యం కాదు. దానం నాగేందర్.. పార్టీ మారిన తర్వాత.. కాంగ్రెసు టిక్కెటుపై సికింద్రాబాద్ ఎంపీగా కూడా పోటీచేశారు గనుక.. ఆయన గురించి ప్రత్యేకంగా సాక్ష్యాలు ఆధారాలు ఇక అనవసరం. కానీ.. మిగిలిన వారు చెప్పిన బుకాయింపు వాదనలకు మన్నన దక్కితే వారికి ఇబ్బంది లేదు.రేవంత్ కప్పిన మూడురంగుల కండువా ఫోటోలను, రాహుల్ ను కలిసిన ఫోటోలను భారాస నేతలు సాక్ష్యాలుగా సమర్పిస్తున్నారు. కానీ వాటివల్ల వేటు వేయడం సాధ్యం కాదు. వేరే పార్టీ నాయకుడిని ఒక పార్టీ ఎమ్మెల్యే కలవడమే అనర్హతకు కారణం కావాలని వారు కూడా వాదించలేరు. ప్రజలకు ఏం చెబుతారు.. నియోజకవర్గ ప్రజలకు ఏం చెబుతారు? అని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి లాంటి వాళ్లు అడుగుతున్నారు. ఏం చెప్పాలో.. వారు నిర్ణయించుకోగలరు. ఆ పర్యవసానాలను వారు ఫేస్ చేసుకోగలరు. వారి గురించి గులాబీలకు ఆందోళన అనవసరంఇలా కాంగ్రెసు పార్టీలో ఉంటూ.. తాము పార్టీ మారలేదని స్పీకరుకు ఇచ్చిన వివరణలను చూసి ప్రజలు నవ్వుతారు కదా.. అని జగదీష్ రెడ్డి ఎద్దేవా చేస్తున్నారు. ప్రజలకు 'నవ్వేంత' చైతన్యం ఉంటే.. వారి ఫిరాయింపుల మీద భారాస పార్టీ కోర్టులో అనర్హత పిటిషన్లు వేసినప్పటినుంచి నవ్వుతూనే ఉండాలి.ఎందుకంటే.. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక.. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నుంచి విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించి.. ఆ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులను కూడా కట్టబెట్టిన పార్టీ వారిది. అలాంటి వారు.. తమ పార్టీనుంచి కొందరు వెళ్లగానే ప్రజాస్వామ్యం గురించి ఆందోళన చెందడం చూసి ప్రజలు నవ్వుకోవాలి కదా.. అని ప్రజలు భావిస్తున్నారు.

## ఎల్ అండ్ టీ ఔటేనా...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తరచూ బెదిరింపులకు దిగుతున్న ఎల్ అండ్ టి సంస్థను మెట్రో రైలు కార్పొరేషన్ నుంచి తప్పించాలని భావిస్తున్నారు. ఇప్పటికే మెట్రో రైలు ఎండీగా ప్రారంభం నుంచి పనిచేస్తున్న ఎన్వీఎస్ రెడ్డిని తప్పించి ఆయన స్థానంలో మరొకరిని నియమించడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఎల్ అండ్ టి సంస్థ చేతులో మెట్రో రైలు ఉంటే తాము అనుకున్నట్లుగా నగరంలో విస్తరణ జరగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. అందుకే త్వరలోనే ఎల్ అండ్ టి సంస్థ కు హైదరాబాద్ మెట్రో రైలు బాధ్యతలను తప్పించాలని ఆయన నిర్ణయించినట్లు అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది.2017లో ప్రారంభమైన... హైదరాబాద్ లో మెట్రో రైల్ 2017లో ప్రారంభమైంది. 29.14 కి.మీ. ఫేజ్-1 నెట్‌వర్క్‌ను ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది. అంటే దాదాపు ఎనిమిదేళ్ల నుంచి ఆ సంస్థ మెట్రో రైలు నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. అయితే తరచూ తమకు నిర్వహణలో నష్టాలు సంభవిస్తున్నాయని తెలిపింది. ఛార్జీలు పెంచుకునేందుకు కూడా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది. అలాగే పార్కింగ్ స్థలాల వద్ద కూడా రుసుము పెంచింది. అయినా సరే ఎల్ అండ్ టి సంస్థ తరచూ నష్టాలు వస్తున్నాయని చెబుతూ తమను

## సంపాదకీయం

# యువత అమెరికా కలలు కల్లలేనా?

దుర్మార్గమైన 50 శాతం టారిఫ్ వడ్డన తర్వాత ట్రంప్ అన్నయ్య తన భారతీయ సోదరులకు మరో దుర్మార్గపు వడ్డన సిద్ధం చేశారు. హెచ్‌వన్-బి వీసా ఫీజు పెంచి ఇప్పటికే అతలాకుతలమైపోతున్న భారత ప్రజానీకానికి మరో గిఫ్ట్ ప్యాకెట్ ఇచ్చారు. హెచ్‌వన్-బి వీసా మీద పనిచేస్తున్న ఉద్యోగులు అమెరికాకు బయట ఉంటే తక్షణమే అమెరికా గడ్డమీద అడుగుపెట్టం డోయ్ అని ఢంకా కొట్టారు. ఇదే అనువైన సమయమని అమెరికాకు భారత్ నుండి ఫ్లైట్ చార్జీలు 50 వేల నుండి లక్షలకు పెంచేశారు. ఈ చర్యలతో కుదేలైపోతున్న ఐటీ రంగం మన కళ్ల ముందు కనిపిస్తోంది. హెచ్‌వన్-బి వీసా ఉద్యోగులు ఇక నుండి తమ వీసా కోసం మూడు వేలు, అయిదు వేల డాలర్లు చెల్లించే కథకు ఫుల్ స్టాప్. నేడు అమెరికా కలలను సాకారం చేసుకోవాలనుకుంటే 85 లక్షల రూపాయలు సంవత్సరానికి వీసా కోసం మాత్రమే ఖర్చు పెట్టాల్సిన గడ్డు పరిస్థితి వచ్చింది. అంటే 1900 శాతం ఛార్జ్ పెరిగింది. సెప్టెంబర్ 20న అమెరికా కాలమానం ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త వీసాల కోసం ఇక నుండి 85 లక్షల రూపాయలను సంవత్సరానికి ఖర్చు చేయాల్సి ఉంటుంది. హెచ్‌వన్-బి వీసాను 1990లో అమెరికా అమలు చేసింది. టెంపరరీగా తమ దేశంలోని కొన్ని రంగాల్లో పనివారు అవసరం అని భావించి ఈ వీసాను ప్రమోట్ చేసింది. 2023లో 23 శాతం ఇండియన్ ఇంజినీర్లు అమెరికాలో ఈ వీసా ద్వారా పనిచేశారు. అది 2025లో 65 శాతానికి చేరుకుంది. ఇప్పుడు ఈ ఫీజు పెంచడంతో అమెరికాలో ఈ వీసాలను ఉపయోగించుకున్న కొన్ని కంపెనీలు నేడు ఇరకాటంలో పడ్డాయి. హిందుస్థాన్ టైమ్స్ ప్రకారం, 2024లో మూడు లక్షల 99వేల 395 మందికి హెచ్‌వన్-బి వీసా మంజూరు కాగా, అందులో భారతదేశం శాతం 71గా ఉంది. చైనా శాతం 11.7గా ఉంది. 2022లో భారత దేశం శాతం 81గా ఉంది. అక్టోబర్ 2022 నుండి సెప్టెంబర్ 2023 వరకు మంజూరైన నాలుగు లక్షల వీసాలలో 72 శాతం వీసాలు ఇండియన్స్ కోసమే కంపెనీలు వాడుకున్నాయి. ఈ లెక్కన చూస్తే, అత్యంత ప్రభావం భారతదేశం మీద మాత్రమే పడబోతుందని స్పష్టమవుతుంది. ప్రపంచీకరణ తర్వాత 1990ల నుండి వచ్చిన ఐటీ బూమ్ భారతదేశ కంపెనీలకు, భారతదేశ యువతరానికి ప్రాణవాయువును అందించింది. ఇంజనీరింగ్ డిగ్రీలు చేసి అమెరికా వెళ్లి లక్షలు గడించి తమ కలల్ని సాకారం చేసుకోవాలనుకున్న ఒక తరం ఆ రోజుల్లో సిద్ధమయింది. తమ కుటుంబ సభ్యులు యూఎస్‌లో ఉన్నారని చెప్పుకుంటూ గర్వంగా ఫీల్ అయ్యే ఒక అసహజమైన సాంస్కృతిక వాతావరణం ఏర్పడింది. దానికి తోడు అమెరికా అల్లుడు అంటూ వివాహాల మార్కెట్ రేట్లు కూడా అలానే పెరిగాయి. ఇంజనీరింగ్ కాలేజీలు అమెరికా ఆశలు అమ్ముకొని పుట్టగొడుగుల్లా వ్యాపించి లక్షలు వసూలు చేసేసి డిమాండ్ కంటే సప్లైని పెంచేసి లాభాల సంచుల్ని నింపుకున్నాయి. అమెరికాలో భారతీయ నిపుణులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలు వీసా ఖర్చులను కంపెనీలే భరిస్తాయి. అయితే అది అప్పుడున్న పరిస్థితి. ప్రస్తుతం సంవత్సరానికి 85 లక్షలు చెల్లించడానికి దాదాపు 70 శాతం ఉద్యో గులకు అలాంటి జీతాలు లేవు. మరి కంపెనీలు ఇంత అధిక శాతాన్ని వీసా కోసం ఆ దేశాలకు ఎందుకు అందిస్తాయి? అన్నది ఒక ప్రశ్న. కాబట్టి ఈ రిస్కు ఏ కంపెనీలు కూడా ఇకముందు తీసుకునే పరిస్థితిలో ఉండవు. అవి ఐటీ స్టాఫ్ మీద విడిచి పెట్టేస్తాయి. వారు కూడా అంతంత ఫీజులను చెల్లించే స్థితిలో ఉండకపోవడం ద్వారా కొత్తవారు అమెరికా కలల్ని కలలుగానే ఉంచేసుకుంటారు. అంతర్జాతీయ పెట్టుబడికి ఒక నేల కావాలి. అత్యంత చవగ్గా దొరికే శ్రామికులు కావాలి. వారు శారీరక శ్రామికులైనా, మేధా శ్రామికులైనా సూత్రం ఒక్కటే. అందుకే ప్రపంచీకరణ అంటూ వారి ప్రయోజనాలకు పనికొచ్చే విధంగా వ్యవస్థను అటూ ఇటూ సర్దు కున్నారు. చవగ్గా దొరికే శ్రామికుల్ని గతంలో తేయాకు పంటల్లో బ్రిటీష్ వారు ఉపయోగించిన విధంగానే, అమెరికాలో ఐటీ పరి శ్రమలో కూడా ఉపయోగించుకున్నారు. ప్రయోజనం పొందింది రెండు వైపులా కార్పొరేట్ వర్గాలే.. మరలా ఇదే ఐటీ శ్రామికులు దేశానికి ముప్పు అని కొత్త ప్రవ చనాలు వల్లిస్తున్నారు. ఐటీ శ్రామికులు అమెరికా లాంటి దేశాలకు పయనించడం ద్వారా ఆ దేశాలకు బాగా పనికొచ్చింది. ప్రయోజనం పొందింది ఆ దేశాల కార్పొరేట్ వర్గమే. మరలా అవుట్ సోర్సింగ్ అంటూ అవే సర్వీసులు మరింత తక్కువ జీతాలకు భారతీయ శ్రామికులతో పని చేయించి ప్రయోజనం పొందింది మరలా కార్పొరేట్ వర్గమే. ఇదే శ్రామికులు సరైన ఉత్పత్తిని అందించడం లేదని పన్నెండు, పద్నాలుగు గంటలు పని చేయమని సెల విచ్చింది అవే కార్పొరేట్లు. అంతకంటే ఉన్నతమైన మరో మార్గం లేక అందులోనే అడ్జస్ట్ అయిపోయిన ఒక వర్గం ఇది. దేశాల మార్కెట్లు ఓపెన్ చేయాలనీ, గోద్రెజ్ తాళాలు కూడా బద్దలు కొట్టేసి ఓపెన్ చేయాలనీ దాన్నే ప్రపంచీకరణ అంటారనీ, ప్రపంచీకరణలో ప్రతి దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందనీ 1990 నుండి మనకు నేర్పారు. మనం కూడా ఉత్తమ విద్యార్థుల్లాగా దాన్నే కంఠస్థం చేశాం. మరి ఇప్పుడు చూస్తే కథ, స్క్రీన్ ప్లే మరోలా మారిపోయింది.

# సెబీకి విశ్వసనీయత ఉందా!




షార్ట్- సెల్లింగ్‌లో 24 జనవరి 2023న ప్రత్యేకత కలిగిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కంపెనీ షేరు ధర పడిపోతుందనే అంచనాతో దాని ధరపై పందెం వేయడం - అదానీ గ్రూప్ అకౌంటింగ్ అక్రమాలు, స్టాక్ మానిప్యులేషన్, షేర్ ధరలను పెంచడానికి ఆఫ్ షోర్ షెల్ కంపెనీలను ఉపయోగించిందని ఆరోపిస్తూ 106 పేజీల నివేదికను ప్రచురించింది. గత వారం ఈ ఆరోపణలలో కొన్నింటిని సెబీ తోసిపుచ్చింది. దాని నిబంధనల ప్రకారం అదానీ కంపెనీలు, సంబంధిత పార్టీల మధ్య ఎటువంటి లావాదేవీలు జరగలేదు. అందువల్ల, పెట్టుబడిదారులకు బహిర్గతం చేయవలసిన అవసరం లేదు. అవి మార్కెట్ మానిప్యులేషన్‌కు కారణమని పేర్కొంది. డబ్బులు దారి మళ్లించినట్లు లేదా నిధులను మళ్లించినట్లు లేదా పెట్టుబడిదారులు డబ్బును కోల్పోయినట్లు ఎటువంటి ఆరోపణలు లేవని కూడా సెబీ పేర్కొంది. అదానీ కంపెనీలు ఏదైనా సంస్థ నుండి తీసుకున్న రుణాలను దర్యాప్తు ప్రారంభానికి ముందే తిరిగి చెల్లించారని కూడా సెబీ పేర్కొంది. యోగ్యత ఆధారంగా, నిందించబడిన లావాదేవీలను తారుమారు లేదా మోసపూరిత లావాదేవీలు లేదా అన్యాయమైన వాణిజ్య పద్ధతులుగా వర్గీకరించలేమని కూడా నిర్ధారించబడింది. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, సెబీ అదానీ సంస్థలపై రెండు అభియోగాలను తొలగించింది, కానీ ఇన్‌సైడర్ ట్రేడింగ్ నుండి పబ్లిక్ ఫ్లోట్ ఉల్లంఘనల వరకు 22 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. గత సంవత్సరం, షార్ట్-సెల్లర్ సెబీ మాజీ చీఫ్ మాధబి పూరి బుచ్ అదానీ గ్రూప్ ఉపయోగించే ఆఫ్‌షోర్ నిధులతో సంబంధాలు కలిగి ఉన్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మే నెలలో భారతదేశ అవినీతి నిరోధక వాచ్‌డాగ్ హిండేబర్గ్ ఆరోపణల ఆధారంగా ఆమెపై మోపబడిన అన్ని అవినీతి ఆరోపణల నుంచి ఆమెను తొలగించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో, హిండేబర్గ్ రీసెర్చ్ వ్యవస్థాపకురాలు నేట్ ఆండర్సన్, కంపెనీని ప్రారంభించిన ఎనిమిది సంవత్సరాల తర్వాత దానిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. హిండెన్‌బర్గ్ విడుదల చేసిన నివేదికతో ప్రపంచం యావత్తూ గగ్గోలు పెట్టగా సెబీ ఆ కీలక ఆరోపణల్ని తోసిపుచ్చడం దారుణం. భారతదేశంలోని అతి ముఖ్యమైన రెగ్యులేటరీ సంస్థ సైతం అదానీ తదితర కార్పొరేట్లకు అనుకూలంగా మారిందనడానికిది తాజా తార్కాణం. అదానీపై హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిరూపణ కాలేదు. అదానీ గ్రూప్ కంపెనీలు ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదు. ఆ సంస్థపై జరిమానా విధించాల్సిన అవసరం లేదు అని సెబీ హోల్ టైం మెంబర్ కమలేష్ చంద్ర వర్షనేరు తన ఆర్డర్‌లో పేర్కొనడం దిగజారుడు తనానికి నిదర్శనం. దీంతో అదానీ పవర్, గౌతం అదానీ, రాజేష్ అదానీలపై కొనసాగుతున్న దర్యాప్తు కార్యకలాపాలకు సెబీ మంగళం పాడింది. అదానీ గ్రూప్ తన కంపెనీల ఆదాయాన్ని పెంచడానికి, షేర్ల ధరలను కృత్రిమంగా మార్చడానికి విదేశీ బినామీ, షెల్ కంపెనీలను వాడుకుందని, అదానీ తీవ్ర ఆర్థిక మోసాలకు పాల్పడ్డారని అప్పట్లో వెల్లడించింది. ఆ దెబ్బతో ఆ సమయంలో స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూపు కంపెనీల విలువ దాదాపు లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ ఆర్థిక అక్రమాలను నిశితంగా పరిశీలించామని, సాక్ష్యాలను సంపాదించామని, దాదాపు 100 పేజీల సాక్ష్యాలను రిపోర్ట్‌లో హిండెన్‌బర్గ్ పేర్కొంది. అయినా అవేవీ సెబీ విచారణలో అక్కరకు రాలేదు లేదా వాటిని చూడ నిరాకరించినట్టుంది. ఏలినవారి మద్దతుగల శతకోటీశ్వరుడు తప్పు చేశారనీ, ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారనీ సెబీ చెప్పగలదా? ముమ్మాటికీ అలాంటిది అసంభవమని గత పదేళ్ల చరిత్ర చెబుతోంది. అప్పటి సెబీ చైర్‌పర్సన్ మాధాబి పురీ బుచ్‌కు అదానీ గ్రూపు సంస్థలతో ఉన్న అక్రమ ఆర్థిక సంబంధాన్ని సైతం హిండెన్‌బర్గ్ బయటపెట్టిన విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిరాధారం అంటూనే బెర్ముడా, మారిషస్ వంటి అఫ్ షోర్ కంపెనీల్లో, అందునా గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ ఆధ్వర్యంలోని ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్లు బుచ్ ఫ్యామిలీ అంగీకరించిన విషయం లోకానికెరుకే! తన భర్త బాల్య స్నేహితుడు నిర్వహిస్తున్న ఫండ్‌లోనూ పెట్టుబడులు పెట్టారని మాధాబి అప్పట్లో ధ్రువీకరించారు. 'అదానీ గ్రూపు సంస్థల్లో పెట్టుబడుల తీరును సమీక్షించాల్సిన సెబీ చైర్మన్‌కు వాటిల్లో వ్యక్తిగత పెట్టబడులు, ఇతర స్పాన్సర్ల నిధులు ఉన్నాయి. ఇది విరుద్ధ ప్రయోజనాల అంశం కిందకు వస్తుంది' అని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. అదానీ కంపెనీలతో సెబీ మాజీ చైర్‌పర్సన్ మాధాబి చరిత్ర ఇదే. దేశంలో కార్పొరేట్ కంపెనీల ఆర్థిక వ్యవహారాలను నియంత్రించవలసిన సంస్థకు అధినేతలుగా అటువంటి వ్యక్తులను నియమించడంలోనే అసలు తిరకాసు ఉంది. నయా ఉదారవాద ఆర్థిక విధానాల అమలు క్రమంలో దేశంలో కార్పొరేట్లు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకుల మధ్య బలమైన బంధం ఏర్పడింది. ఆ బంధం గత పదకొండేళ్ల నరేంద్ర మోడీ పాలనలో మరింతగా బలపడింది. అందుకే ఈ మూడు తరగతులకు చెందినవారు ఒకరినొకరు సమర్థించుకోవడం రివాజుగా మారింది. తాజా అంశం వాటిలో ఒకటి మాత్రమే! అదానీ సెకీ కుంభకోణం గురించి ఒకసారి గుర్తు తెచ్చుకున్నా ఈ విషయం అర్థం అవుతుంది. అదానీ గ్రూపు కార్పొరేట్లు, సెకీ, రాష్ట్ర విద్యుత్ రంగ ఉన్నతాధికారులు అప్పటి ప్రభుత్వాధినేతతో జరిపిన మంతనాలు, వేల కోట్ల రూపాయలు చేతులు మారడం, ఇవన్నీ ఒక్కసారి సినిమా రీల్ మాదిరి తిరుగుతాయి.

# సంఘ సంస్కర్త బంకుపల్లె మల్లయ్యశాస్త్రి

బంకుపల్లె మల్లయ్యశాస్త్రి ప్రముఖ పండితుడు. . రచయిత. ప్రధానంగా సంఘసంస్కర్త. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన మల్లయ్యశాస్త్రి హైందవ సాంప్రదాయంలో ఉన్న మూఢాచారాలను పూర్తిగా వ్యతిరేకించాడు. స్త్రీ పునర్వివాహము శాస్త్రీయమని అనేక సభలలో వాదించి నిరూపించాడు. స్త్రీ విద్య ఆవశ్యకత గురించి పలు ఉపన్యాసాలు చేశాడు. తన ద్వితీయభార్యకు విద్య నేర్పించి మూడు ప్రబంధాలు, భారత భాగవత పురాణాలను నేర్పించాడు. ఆయన నేర్పిన విద్య, అందించిన ప్రోత్సాహం కారణంగా ఆమె సంగ్రహ రామాయణము, మరికొన్ని గ్రంథాలను రచించ గలిగింది. రజస్వలానంతర పురుష సంయోగార్హ కాలమే స్త్రీలకు వివాహకాలం అన్న సిద్ధాంతాన్ని ప్రకటించాడు. స్త్రీ పునర్వివాహము పూర్వాచారము కాకపోయినప్పటికి శాస్త్రీయము కాబట్టి ఆచరణీయమని వాదించాడు. సతీ శాసనము వచ్చిన తర్వాత పునర్వివాహము అవశ్యకత కలిగినదని వాదించి పత్రికలలో చర్చ కొనసాగించాడు. శారదా చట్టం ప్రతిపాదించిన కాలంలో ఆ చట్టానికి అనుకూలంగా మద్రాసు మొదలైన పలు ప్రాంతాలలో పలు సభలలో చర్చలు చేసి పండితులతో రజస్వలానంతర వివాహమే శాస్త్రీయమని అంగీకరింప చేశాడు. మల్లయ్య శాస్త్రి కుమార్తె కృష్ణవేణమ్మను శతావధాని వేదుల సత్యనారాయణశాస్త్రికి ఇచ్చి పునర్వివాహం చేశాడు. తన రెండవ భార్యవలన కలిగిన ప్రథమ కుమారుని జనన సమయంలో వారి ఆచారం ప్రకారం నల్లమేకను శక్తికి బలి ఇవ్వవలసి ఉండగా, ఆ ఆచారాన్ని విసర్జించాడు. శాఖాంతర వివాహం చేసి ఆకాలంలో ఆదర్శంగా నిలిచాడు. అస్పృశ్యత వ్యతిరేకంగా ఆంధ్రపత్రిక, త్రిలింగ పత్రికలలో వ్యాసాలు రాశాడు. మద్రాసు, నెల్లూరు, గుంటూరు, గోదావరి, కృష్ణ, విశాఖపట్నం, గంజాం మండలాలలో తిరిగి అస్పృస్యతా ప్రచారం చేశాడు. శూద్రులను తన ఇంటికి పిలిచి వారితో పాటు భోజనము చేసేవాడు. అప్పారావు అనే ఒక బ్రాహ్మణేతరుడిని తన ఇంటిలోనే ఉంచుకుని తన కుమారులతో పాటుగా చదువు సంధ్యలు చెప్పాడు. ఆయన ఆంధ్రపత్రిక, భారతి పత్రికలద్వారా ధర్మశాస్త్రములను పరిశీలించి అందలి విషయాలను సప్రమాణకంగా ప్రకటించేవాడు. మల్లయ్యశాస్త్రి 1876వ సంవత్సరం ఏప్రిల్ 29వ తేదీ ధాత నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి నాడు పునర్వసు నక్షత్రము, తులాలగ్నములో గంజాం జిల్లా సింగుపురం గ్రామంలో తన మాతామహుని ఇంటిలో జన్మించాడు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలానికి చెందిన ఉర్లాం గ్రామం. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, గంగన్న. ఆయనది కృష్ణ యజుశ్శాఖ, ఆపస్తంబ సూత్రుడు, భారద్వాజ గోత్రుడు. మల్లయ్యశాస్త్రి తన ఐదవ యేట తన తండ్రివద్ద వేదాధ్యయనము ప్రారంభించాడు. తరువాత ఉర్లాం జమీందారు కందుకూరి బసవరాజు ఆస్థాన పండితుడైన భళ్లమూడి లక్ష్మణ శాస్త్రి వద్ద సంస్కృతము నేర్చుకున్నాడు. తన పదహారవ యేడు వచ్చే సమయానికి పంచ.కావ్యాలు పూర్తిగా చదివాడు. తరువాత పర్లాకిమిడి రాజా వారి సంస్కృత కళాశాలలో చేరి అక్కడ భళ్లమూడి వెంకటశాస్త్రి వద్ద శృంగార నైషధము, అభిజ్ఞాన శాకుంతలము చదివాడు. తరువాత పరవస్తు రంగాచార్యుల వద్ద సిద్ధాంత కౌముది పూర్తి చేశాడు. కూరెళ్ల సూర్యనారాయణశాస్త్రి వద్ద తర్కశాస్త్రము చదువు కున్నాడు. పోకల సింహాచలం వద్ద సంగీతము నేర్చుకున్నాడు. బంకుపల్లి కామశాస్త్రి వద్ద మంత్ర శాస్త్రాన్ని అభ్యసించాడు. భళ్లమూడి దక్షిణామూర్తి శాస్త్రి వద్ద పంచదశ ప్రకరణములు, గీతాభాష్యము చదువు కున్నాడు. శ్రీకూర్మం సంస్కృత పాఠశాల పండితుడైన నౌడూరి వెంకటశాస్త్రి వద్ద మనోరమ, శబ్దరత్నములు, పారిభాషేందు శేఖరము చదివాడు. గిడుగు రామమూర్తి పంతులు వద్ద ఇంగ్లీషు చదివాడు. మంత్రశాస్త్ర విద్యలో తన సహాధ్యాయి అయిన గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద వేదాంత, మీమాంస శాస్త్రాలను నేర్చుకున్నాడు. నీలమణి పాణిగ్రాహి వద్ద సూర్యసిద్ధాంత దర్పణాలను చదివి దృక్సిద్ధ పంచాంగాలను ఐదారు సంవత్సరాలు వెలువరించాడు. మల్లయ్యశాస్త్రి తన 21వ యేట శ్రీకాకుళం హైస్కూలులో తెలుగు పండిత పదవికి 18మంది పండితులతో పోటీపడి ప్రథముడిగా నెగ్గి ఆ ఉద్యోగాన్ని సంపాదించు కున్నాడు. అక్కడ రెండు సంవత్సరాలు పనిచేశాడు. తర్వాత కొంతకాలం లుకలాం గ్రామంలో కన్నేపల్లి రామావధాని కుమారులకు సంస్కృతం బోధించాడు. ఆ తర్వాత పర్లాకిమిడి రాజా వారి ఇంగ్లీషు కళాశాలలో తెలుగు పండిత పదవిని చేపట్టాడు. బరంపురం సిటీ కాలేజీలో కూడా సంస్కృతాంధ్ర పండితుడిగా కొంతకాలం పనిచేశాడు. 1912లో కలకత్తా సంస్కృత విద్యా పీఠంలో పరీక్ష ఉత్తీర్ణుడై కావ్యతీర్థ బిరుదాన్ని పొందాడు. సంస్కృతంలో సీతా కళ్యాణము, జానకీ వహ్ని ప్రవేశము అనే పురాణ హరికథలుగా వ్రాసినందుకు సంస్థానం రాజు "పురాణ వాచస్పతి" అనే బిరుదును ప్రదానం చేశాడు. ఆంధ్ర విద్యారణ్య, విద్యారత్న బిరుదులు పొందాడు. ఆయన కాశీయాత్రను ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఖరగ్‌పూర్ వద్ద 1947, సెప్టెంబరు 26న తనువు చాలించాడు.

# గర్భ నిరోధక పద్ధతులు- ఆరోగ్యం

మహిళా ఆరోగ్యం, శ్రేయస్సు కాపాడడంలో గర్భ నిరోధక పద్ధతులు బహుళ ప్రచారం పొందాయి. ప్రపంచవ్యాప్తంగా జనాభా నియంత్రణకు గర్భ నిరోధక పద్ధతులు వరంగా మారాయి. ఎంత మంది పిల్లలను కనాలి, ఎప్పుడు కనాలి లాంటి నిర్ణయాలు తీసుకొని గర్భనిరోధక పద్ధతులను అవలంబిస్తూ కుటుంబాలు ఎదగడం చూస్తున్నాం. "ఇద్దరు పిల్లలే ముద్దు" అనే నినాదం నుంచి నేడు "ఒక్కరు లేదా అసలే వద్దు (వన్ ఆర్ నన్)" నినాదాన్ని వెంటేసుకొని గర్భ నిరోధక మార్గాలను పాటిస్తూ ఒక్కరే సంతానాన్ని కనడం వరకు పరిస్థితి వచ్చింది. నేడు అందుబాటులో ఉన్న గర్భ నిరోధక పద్ధతులు, యువతలో లైంగిక - పునరుత్పత్తి ఆరోగ్యాలపై సమాచారంతో కూడిన ఎంపిక పట్ల సాధారణ ప్రజలకు అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 26 సెప్టెంబర్ రోజు "ప్రపంచ గర్భ నిరోధక దినోత్సవం (వరల్డ్ కాంట్రసెప్టివ్ డే)" పాటించడం 2007 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ గర్భ నిరోధక దినం-2025 ఇతివృత్తంగా "అవాంతరాలను ఛేదించడం, వారసులను నిర్మించడం - అందరి ముంగిట గర్భ నిరోధక పద్ధతులు" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పించడం జరుగుతోంది. ప్రజారోగ్య సిబ్బంది, ఎన్‌జీఓ సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో గర్భ నిరోధక పద్ధతుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలి. గర్భ నిరోధక పద్ధతులతో మహిళా సాధికారత, పరిపూర్ణ ఆరోగ్య సురక్ష, కెరీర్ అభివృద్ధి, కుటుంబ ఆరోగ్యం, మహిళా హక్కుల పరిరక్షణ, లింగ సమానత్వ సాధన లాంటి ప్రయోజనాలు కూడా కలుగుతున్నాయి. నేడు పలు రకాల గర్భ నిరోధక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. ఇంప్లాంట్లు, గర్భాశయ పరికరాలు (ఐయూడిలు), స్టెరిలైజేషన్ వంటి గర్భ నిరోధక పద్ధతులు పాటించడం కొనసాగుతున్నది. గర్భ నిరోధక మాత్రలు, ఇంజెక్షన్లు, ప్యాచ్‌లు, వాసెక్టమీ, కండోమ్‌లు, యోని రింగులు వంటి పద్ధతులను కూడా పాటిస్తున్నారు. ప్రణాళిక చేయని గర్భాలను తగ్గించడం, తమ కెరీర్‌ను బట్టి నిర్ణయాలు తీసుకోవడం, లింగ సమానత్వ సాధన, మహిళ లైంగిక ఆరోగ్యాన్ని బట్టి గర్భం దాల్చడం, గర్భ నిరోధక పద్ధతులను ప్రచారం చేయడం లాంటి లక్ష్యాలను ఈ వేదికగా వివరిస్తారు. అన్ని వయస్సుల వారికి, అన్ని వర్గాల ప్రజలకు, ఆడ మగ వర్గాలకు, కుటుంబ నేపథ్యాలకు తావులేకుండా అందరికీ గర్భ నిరోధక పద్ధతులు, లైంగిక ఆరోగ్యాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతున్నది. యుక్త వయస్సు వచ్చిన తర్వాత గర్భం దాల్చడం, ఇద్దరు పిల్లల మధ్య 3 లేదా అంత కన్న ఎక్కువ సంవత్సరాలు ఉండే విధంగా చూసుకోవడం, ఎందరు పిల్లల్ని కనాలి అనే విషయంలో నిర్ణయం తీసుకొని తగు రీతిలో గర్భ నిరోధక పద్ధతులను పాటించడం విధిగా జరగాలి. గర్భ నిరోధక పద్ధతుల అమలు వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం పట్ల పలు రకాలుగా ప్రభావాన్ని చూపుతున్నాయి. కుటుంబ నియంత్రణ అమలులో గర్భ నిరోధక పద్ధతులను ప్రభుత్వాలు పలు విధాలుగా ప్రచారం చేయడం, సఫలం కావడం, ప్రపంచ స్థాయిలో జనాభా నియంత్రణ జరగడం చూసాం, నేటికీ చూస్తూనే ఉన్నాం. గర్భ నిరోధక పద్ధతులతో మాతాశిశు ఆరోగ్యం, ప్రణాళిక చేయని గర్భం దాల్చడాన్ని నిరోధించడం, మహిళ ఆరోగ్యానికి పట్టం కట్టడం లాంటి ప్రయోజనాలు ఒనగూడు తున్నాయి. గర్భ నిరోధక పద్ధతుల ద్వారా మహిళా లోకం ఆరోగ్యాన్ని పొందుతూ శక్తివంతం కావడం జరుగుతున్నది.

# ఎంబిబిఎస్ సాధించిన పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

**అగ్ని ధార న్యూస్, మహమ్మదాబాద్/ గండీడ్:** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం టంకర గ్రామానికి చెందిన కామారం నవనీత అనే అమ్మాయి నీట్ మొదటి దశలో ఎంబిబిఎస్ సాధించి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అమ్మాయి వాళ్ళ కుటుంబం పేదరికంతో రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి వాళ్లది కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదు ప్రస్తుతం పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తున్నారు.గండీడ్ మండల కేంద్రంలో ఆర్థిక సహాయం అందించిన ఉమ్మడి జిల్లా మరియు వివిధ మండలాల నాయకులు అమ్మాయిని గురువారం ఘనంగా సన్మానం చేసి 31 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అమ్మాయి మాట్లాడుతూ నేను వైద్య విద్యలో రాణించిన తర్వాత పేద ప్రజలకు సేవ చేస్తానని చెప్పడం జరిగింది. ఈ అమ్మాయిని ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలు అందరు కూడా బాగా చదువుకోవాలని ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని వివిధ పార్టీల నాయకులు సంఘాల నాయకులు విద్యావంతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ఉమ్మడి గండీడ్ మండలం మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మండల పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు



కప్లాపూర్ ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కామి వెంకటరాములు, మధు గౌడ్,అంబెద్కర్ సంఘం మండల అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, ఎంఆర్పిఎస్ మండల అధికార ప్రతినిధి జె.వివేకానంద్, కొడంగల్ నియోజకవర్గ అంబెడ్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి గౌరగల్ల కృష్ణ మౌర్య, లెక్చరర్ ర్యాకం కేశవులు, మరికల్ వెంకట్రాములు, చాకలి శ్రీనివాస్, మైసగల్ల రాము రావణ్ ధర్మ, టీచర్ గోపాల్, జనార్ధన్, శంకర్, కేశవులు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ మాత దేవి బ్రహ్మోత్సవాలకు సినీ నటి శ్యామలకు ఆహ్వానం

**బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలం ఎక్కయిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో దుర్గామాత తల్లి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు హైదరాబాదులో సినీనటి శ్యామల ని గ్రామానికి మరియు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నవారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ లోని సింగీతం గ్రామంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు దుర్గమ్మ శ్రీ లలిత త్రిపుర సుందరి శాకంబరీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అర్చకులు స్తోత్రలు పారాయణ చేశారు కుంకుమార్చన చేసి హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

## దళిత గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి

**కలెక్టర్ ని కలిసిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మ కొండా రాములు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు గుమ్మ కొండా రాములు మర్యాద పూర్వకంగా కలిశారు జిల్లా లోని దళిత, గిరిజనుల యొక్క పలు అంశాలపై చర్చించారు. పలు సమస్యలపై కలెక్టర్ కి విన్నవించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని జిల్లెల్ల రాములు తెలిపారు.

## రామగుండం నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గురువారం రోజున రామగుండం ఎమ్మెల్యేఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్ బీ, మున్సిపల్ అధికారులు, డీఈ, ఏఈలతో కలిసి వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి కావాలని సూచించారు. ప్రజలకు తక్షణ అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా రహదారుల మరమ్మతులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పంచాయతీ రాజ్ మరియు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనులను సమగ్రంగా సమీక్షించి అధికారులు తగిన చర్యలు



తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనులలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగితే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజలకు సకాలంలో సౌకర్యాలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## సామాజిక ఐక్యవేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 5వ అలాయ్ బలాయ్

**అధ్యక్షులుగా బండారి రాయమల్లు ప్రధాన కార్యదర్శిగా సభ మల్లయ్య ఏకగ్రీవ ఎన్నిక**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గురువారం రోజున జవహర్ నగర్ శిశు మందిర్ లో వివిధ కుల సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని వ్యవస్థాపక అధ్యక్షులు క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలోఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ప్రభుత్వ విశ్రాంతి ఉపాధ్యాయులు, బండారి రాయమల్లు ని, ప్రధాన కార్యదర్శిగా సబ్బు మల్లయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షునికి అలాయ్ బలాయ్ వ్యవస్థాపక అధ్యక్షులు క్యాతం వెంకటరమణ కాషాయ కండువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ... ఐదవ తేదీన నిర్వహించే అలైబలై కార్యక్రమం గోదావరిఖనిలోని దాదాపు 50 కి పైగా గలకులసంఘాల వందలాదిమంది ప్రతినిధులతో నిర్వహించుటకు కృషి చేస్తానని సామాజిక అసమానతలకు తావు లేకుండా



13 సంవత్సరాలుగా నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో, ముసుకుల భాస్కరెడ్డి,బొంకూరు మధు,దుబాసి బొందయ్య, రామ్టెంకి శ్రీనివాస్, వీరేశం, స్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.ఆహ్వాన సమితి పూర్తి కమిటీ నీ శుక్రవారం రోజున అధ్యక్షులుప్రకటిస్తారని తెలిపారు.

## తెలంగాణ భవన్ లో భూ బాధిత రైతుల సమావేశం

**రీజనల్ రింగ్ రోడ్డు భూ బాధితులకు బీ ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది.**

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో భూ నిర్వాసితుతో సమావేశమైన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అన్ని మార్గాలు అవలంబిస్తాం.కాంగ్రెస్ పార్టీ ఎపుడూ అధికారంలో ఉన్నా ప్రజలకు ఇబ్బందులు తప్పవు ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ను కాంగ్రెస్ నేతలు ఇష్టారాజ్యంగా మారుస్తున్నారు.అన్నారు.పేద రైతుల భూములు లాక్కోవడమే కాదు. నష్ట పరిహారం కూడా సరిగా ఇవ్వడం లేదు అని అన్ని జిల్లాల ట్రిపుల్ ఆర్ రైతులు సంఘటితంగా పోరాడాలి. త్వరలోనే బీఆర్ఎస్ తరపున అలైన్మెంట్ మార్పుకు వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం అని ఈ సందర్భంగా వారు రైతులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో,ఎమ్మెల్సీ నవీన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోలీ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్,శ్రీనివాస్ యాదవ్, విజిత రెడ్డి,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మున్సిపాల్టీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## రైతులకు తాటిపత్రులు పెస్టిసైడ్ మందులు స్ప్రే చేసే పంపులు పంపిణీ



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:** ఈరోజు మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం కప్లాపూర్ గ్రామంలో తాటిపాత్రులు పెస్టిసైడ్ మందులు స్ప్రే చేసే పంపులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు రైతులకు అండగా ఉంటూ వారి శ్రేయస్సు కోసం పాటుపడే పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏం ఆశన్న, మొగులయ్య గౌడ్, రాములు, గౌడ్ లక్ష్మారెడ్డి, గ్రామ అధ్యక్షులు కయ్యా అనంతయ్య, వెంకటయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చెన్నకేశవులు గౌడ్, జనార్దన్ రెడ్డి, కే.వెంకటయ్య పి.లక్ష్మణ్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి కి సన్మానం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండిడ్:** గండీడ్ మండలం గోవిందపల్లి తాండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూఇటీవల బదిలీపై జంగం రెడ్డిపల్లి గ్రామానికి వెళ్లిన సందర్భంగా హైమావతిని గురువారం గోవిందపల్లి తాండ గ్రామపంచాయతీ దగ్గర గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ బాలవర్ధన్ రెడ్డి, కురుమయ్య, పంచాయతీ కార్యదర్శి రవీందర్, గ్రామస్తులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు


## కాత్యాయనీ దేవిగా దుర్గామాత అమ్మవారు అవతారం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ పరిధిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవములో భాగంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయనీ దేవిగా కనకదుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జూలూరి రమేష్ బాబు దంపతులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పూర్వం కత అనే మహర్షికి దేవి ఉపాసన వల్ల ఒక కుమారుడు కలిగాడు చిన్నతనం నుంచే తండ్రి నుంచి భక్తిని అలవర్చుకున్న ఆ తపస్తికే కాత్యాయనుడు. దేవి భక్తుడు కావడంతో దేవి నే పుత్రికగా పొందాలని తపస్సు చేశాడు దేవి ప్రసన్నురాలై ఆ మహర్షికి పుత్రికగా జన్మించింది కాత్యాయనీ పుత్రిక కనుక ఆమె కాత్యాయనీ దేవి ప్రసిద్ధి పొందింది గా అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ గోదాంలో ఏర్పాటు చేసిన సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో. నిరంతరం రైతుల కోసం పనిచేస్తుందని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతులకు 100% సబ్సిడీతో వేరుశనగ విత్తనాల పంపిణీ చేయడం జరిగిందని రేపటి నుండి ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న రైతులు మరియు వేరుశనగ పంట సాగు చేసే రైతులు వారి పాసు బుక్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డు జీరాక్స్ సహకారంతో అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా టోకెన్ తీసుకొని వేరుశనగ విత్తనాలను పొందగలరని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, శతాబ్ది టౌన్షిప్ కాసు శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ అజీజ్ ,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న జిల్లాలో మంత్రుల పర్యటన





**కొండారెడ్డిపల్లి గ్రామంలో 91.71 కోట్లతో అభివృద్ధి పనులు**

**కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధి అధికారుల సమీక్షా లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ సోమవారం జిల్లాలో రాష్ట్ర మంత్రుల పర్యటన విజయవంతం కావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని వంగూర్ మండలానికి చెందిన కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 91.71 కోట్లు రూ. 9,171 లక్షలు రూపాయల అంచనా వ్యయంతో 18 రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను రాష్ట్ర మంత్రులు ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్, అభివృద్ధి పనుల ప్రత్యేక అధికారి దేవ సహాయంలతో కలిసి కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని, ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కృషి చేయాలని ఆదేశించారు. గత నెలలుగా కొన్ని శాఖలు చురుకుగా పనులు పూర్తి చేసినందుకు ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మంత్రుల పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రోటోకాల్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల పురోగతి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభోత్సవం, నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ప్రారంభం, చిల్డ్రన్స్ పార్క్, వ్యాయామశాల, ఆర్ఎంపీ రోడ్డు వంటి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, అదనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు అందే సౌకర్యాలు అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉండేలా ప్రతి శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా కొండారెడ్డిపల్లి గ్రామం సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలి





**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యువజన సంఘం సభ్యుల పిలుపు మేరకు ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలని అమ్మవారి దీవెనలతో మండల ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని దోకూరి ప్రభాకర్ రెడ్డి కోరారు. అనంతరం భక్తులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేణు రెడ్డి, యాదయ్య, చెన్నకేశవులు, పుట్ట పాండు, మీసేవ మల్లేష్, నర్సింహారెడ్డి, రాజేందర్ నాయక్, శివకుమార్ గౌడ్, బొల్లా యాదిగిరి, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, పవన్, మరియు తదితరులు పాల్గొన్నారు.


## మరో 2 రోజుల వానలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం అల్పపీడనంగా, శుక్రవారం వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శనివారం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదవుతాయని అంచనా వేశారు. గురువారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నల్లగొండ, సూర్యాపేటలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోకూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రం భీం, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి లక్కీడ్రాలో బహుమతి పొందండి

**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ప్రయాణించండి లక్కీ డ్రా లో బహుమతి లను పొందాలని జగిత్యాల ఆర్టిసి డి. ఎం. కల్పన కోరారు. గురువారం జగిత్యాల మీడియా కు ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దసరా పండుగను పురస్కరించుకొని ప్రయాణికుల కోసం లక్కీ డ్రా లను ప్రవేశ పెట్టిందన్నారు. ఆర్టీసీలోని డీలక్స్, సెమీ డీలక్స్, సూపర్ లగ్జరి, లహరి, నాన్ ఏ.సి, ఏ. సి బస్సులలో ప్రయాణించే ప్రయానికులందరు లక్కీ డ్రా కు అర్హులన్నారు. ఈ దస రా వేళ సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 6 వరకు ప్రయాణించే ప్రయాణికులు తమ టిక్కెట్ల వెనుక తమ పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్ లలో ఏర్పాటు చేసే లక్కీ డ్రా బాక్స్ లలో వేయాలని డి. ఎం. కోరారు. కరీంనగర్ రిజియన్ పరిధిలోని టిక్కె ట్ల ను సేకరించి అక్టోబర్ 8న డ్రా తీసి ముగ్గురు విజేత లను ప్రకటిస్తారని పేర్కొన్నారు.

## ఢిల్లీ నుండి రామగుండం చేరుకున్న ప్రమీలకు స్వాగతం పలికిన సమతా సైనికులు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈనెల 21న నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్ యాక్టివిట్స్ సంస్థ(నిఫా)2025 రాష్ట్రీయ అవార్డు అందుకొని గురువారం తిరిగి రామగుండం చేరుకున్న సమతా ఫౌండేషన్ సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీలను సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు రామగుండం రైల్వే స్టేషన్ లో రిసీవ్ చేసుకుని పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ కళా సేవా రంగాలలో సేవలందించిన వారిని నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్ యాక్టివిట్స్ సంస్థ 2025 సంవత్సరానికి ఎంపిక చేసిన 48 మందిలో తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరిలో ప్రమీల ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు భవిష్యత్తులో మరెన్నో పొందాలని ప్రమీలతో పాటు సభ్యులందరికీ ఇలాంటి అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్, శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు సంపత్ (ఆర్ఎఫ్ సి ఎల్), వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారత రత్న అవార్డు ఇవ్వాలి

**బిసి సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షుడు మేకల రాజేందర్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ 110 వ జయంతి ఉత్సవాలు మార్కండేయ కమిటీ పట్టణ అధ్యక్షుడు మేకల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రం పట్ల ఆయన నిబద్ధతను ఆయన పోరాటపటి మను కొనియాడుతూ రానున్న భవిష్యత్ తరాలకు బాపూజీ చరిత్రను స్ఫూర్తి పొందేలా సామాజిక తెలంగాణ ఉత్సవాలలో పాల్గొంటూ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో, కొండా లక్ష్మణ్ బాపూజీ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ సామాజిక తెలంగాణ పట్ల మన సమాజం ఇతర బీసీ కుల సంఘాలతో కలిసి ప్రయాణం చేస్తూ సామాజిక తెలంగాణ సాధించే దిశగా అందరూ భాగస్వాములు కావాలని ఇతర బీసీ కులాలతో మమేకమవుతూ కార్యాచరణ చేపట్టాలని చెప్పి కోరారు కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మకం రమేష్ కోశాధికారి గంజి ప్రసాద్, కుల పెద్దలు గంజి మురళి, బోడ నరసింహ, కర్నె జంగయ్య గోషికే అమరేందర్, నామాని రమేష్, ప్రకాష్ కోట ఆనంద్ హరీష్ ,స్వాతిన్ రవికుమార్ జిల్లా నరేందర్ కర్నాట లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లింగారావుపల్లి గ్రామంలో బండగల్ల మైసయ్య ఆరోగ్యం తో మరణించడం జరిగింది. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ 3 000 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతుడి కుటుంబలకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, లింగరావుపల్లి తాజా మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య , ఉప సర్పంచ్ పర్దేపురం మణికంఠ, యాదయ్య, శేఖర్ రెడ్డి, బొచ్చుపల్లి, వెంకటయ్య, టేకురి రాములు, బొచ్చుపల్లి రాములు, టేకురి శివలింగం, బండ గళ్ళ, జంగయ్య, మేలిగిరి రాములు, మల్లెముగ్గల అంజీ సైదులు, రాజీవ్ గాంధీ, శ్రీధర్, కుమార్, రబ్బాని, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన కప్పేరా ఆంజనేయులుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన 26 వేల రూపాయల చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరం లాంటిదని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యద్మ శేశిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజామోద్దీన్, సుధాకర్ రెడ్డి,శ్రీశైలం పాండు యాదయ్య, రవి, జక్కుల శ్రీశైలం, యువజన కాంగ్రెస్ నాయకులు జంగయ్య గౌడ్, శివ శ్రీశైలం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మార్ల నర్సమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది చనిపోవడం జరిగింది విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని 3000 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యుల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4000 వేల రూపాయలు మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు పబ్బతి వెంకటయ్య,శ్రీపతి, కార్యకర్తలు తిరుపతయ్య, లకుమాళ్ళ చెన్నయ్య, పబ్బతి రాంచెందర్, పబ్బతి రాజు,మేకల శ్రీను, పబ్బతి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు పబ్బతి వెంకటయ్య,శ్రీపతి, కార్యకర్తలు తిరుపతయ్య లకుమాళ్ళ చెన్నయ్య, పబ్బతి రాంచెందర్, పబ్బతి రాజు మేకల శ్రీను, పబ్బతి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ ఘన విజయం

**40 ఏళ్లలో రెండవసారి మట్టి కలిచిన ఐ ఎన్ టి యు సి**

**ప్రశాంతంగా ముగిసిన రామగుండం ఎన్టీపీసీ గుర్తింపు సంఘ ఎన్నికలు ...**

**ఫలితాలు విడుదల.......**



**అగ్నిధార న్యూస్,( రామగుండం)::** రామగుండం ఎన్టిపిసి ఉద్యోగుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బిఎంఎస్ ఘన విజయం సాధించింది. గురువారం ఉదయం 6 నుంచి సాయంత్రం మూడున్నర వరకు జరిగిన ఎన్నికల్లో 212 ఓట్లకు గాను 208 ఓట్లు పోలయ్యాయి. బి ఎం ఎస్ 102 ఓట్లు సాధించగా ఐఎన్టియుసికి 94 ఓట్లు వచ్చాయి. కేవలం ఎనిమిది ఓట్ల మెజారిటీతో బి. ఎం. ఎస్ గట్టెక్కింది. ఐదు ఓట్లు మారితే ఫలితం మరోలా ఉండేది. ఎన్నికల్లో పోటీ చేసిన సిఐటియుకు 12 ఓట్లు వచ్చాయి. గతంలో కూడా ఐ ఎన్ టి యు సి 10 ఓట్ల తేడాతో ఓడిపోయింది. గతంలో జరిగిన రెండు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన ఐ ఎన్ టి యు సి ఈసారి చతికిలబడింది. చాప కింద నీరులా బి ఎం ఎస్ అనూహ్య విజయం సాధించి కొత్త చరిత్ర సృష్టించింది. ఎన్టిపిసి రామగుండంలో మొట్టమొదటిసారి 40 ఏళ్ల క్రితం జరిగిన వెరిఫికేషన్ ఎన్నికల్లో కూడా బిఎంఎస్ విజయం సాధించింది. ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ గెలుపు వరించలేదు. ఐ ఎన్ టి యు సి లో బలమైన నాయకుడు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో 75% పైగా ఓట్లు సాధిస్తుందని అందరు భావించారు. కానీ ఉద్యోగులు వారి విభిన్నమైన శైలిని కనబరిచారు. ఇప్పటివరకు వరుసగా మూడోసారి ఏ యూనియన్ గెలవలేదు. అదే సాంప్రదాయం పునరావృత్తమైంది. ఉదయం నుంచి కురిసే వర్షంలో మూడు యూనిట్ల నాయకులు మెయిన్ గేటు వద్ద టెంట్లు వేసుకుని ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది. ఫలితాల అనంతరం బి ఎం ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి సాగర్ రాజు రంజిత్ మహేష్ మాట్లాడుతూ ఇది ఉద్యోగుల విజయం అని అన్నారు. కార్మికులు ఇచ్చిన తీర్పును గౌరవించే వారికి అనుకూలంగా పనిచేస్తామని అన్నారు. కార్మికులు ఎవరికి భయపడకుండా చక్కగా ఓటు వేసి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారని వారు కొనియాడారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కందుల సంధ్యారాణి సోమారపు లావణ్య అరుణ్ కుమార్ సింగరేణి బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు బండారి కనుకయ్య బి ఎం ఎస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి పోగుల స్వామి గాండ్ల కొమురయ్య రాములు మేకల రామస్వామి కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు శ్రీనివాస్ పురుషోత్తం రాజు సాదుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవం వేడుకలు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమానికి ఏసీఎమ్ఓ డాక్టర్ బి.అంబిక హాజరై 29 మంది ఫార్మసిస్టులకు శాలువాలు కప్పి సత్కరించారు. మెమొంటోలు బహూకరించారు. సందర్భంగా డాక్టర్ అంబికా మాట్లాడుతూ రోగులకు మందులు టాబ్లెట్లు పంపిణీ,వాటిని వాడే విధానంలో సూచనలు సలహాలు అందజేస్తారని,ఆరోగ్య సమస్యల నివారణ విషయంలో తగిన జాగ్రత్తలు అందిస్తారని డాక్టర్లకు,రోగులకు అనుసంధానకర్తగా ఫార్మసిస్టు వ్యవహరిస్తూ సరైన మందులను రోగులకు అందించడం,కేవలం మందుల పంపిణీ కాకుండా హాస్పిటల్ కి సంబంధించిన యంత్ర పరికరాలు సర్జికల్ డిస్పోజబుల్స్ మందులను సకాలంలో తెప్పించి రోగులకు అందించే విషయంలో ముందంజలో ఉన్నారని వారిని కొనియాడారు. ప్రతి సంవత్సరం కూడా అంతర్జాతీయ ఫార్మసిస్టు దినోత్సవాన్ని పండుగలా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓ ఏ ఐ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి పేతాలజిస్ట్,డాక్టర్లు రమేష్ సతీష్,రామ్మోహన్ డాక్టర్ శ్రీనివాస్ అరవింద్ మురళీకృష్ణ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీడుల శ్రీనివాస్,వేముల అశోక్ సింగరేణి ఏరియా హాస్పిటల్ మ్యాట్రిన్ నిర్మల కుమారి సుమంగళి దారా సుశీల అడప కుమారస్వామి ఫార్మసిస్టులు పద్మలత సరోజ వెంకటేశ్వర్లు రత్నమాల శ్రీనివాస్ గౌరీ విజయలక్ష్మి లక్ష్మి సంతోష్ ఫ్లారెన్స్ పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీవన్ లో ముందస్తు బతుకమ్మ సంబురాలు



**అగ్ని ధార న్యూస్, (రామగుండం)** సింగరేణి ఆర్జీ1లో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. గురువారంసాయంత్రం అర్జీ1 జియం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్జి1 జిఎం డి.లలిత్ కుమార్,ఆర్టీ1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎప్పుడు విధి నిర్వహణలో బిజీగా ఉంటున్న ఉద్యోగులు పండుగల సమయంలో మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించి భక్తి శ్రద్దలతో రక రకాల పూలతో బతుకమ్మలు పేర్చి సంబురాలు చేసుకోవడం వారి మానసిక ఉల్లాసానికి భక్తీ భావానికి తెలంగాణ సంస్కృతిలో భాగంగా పూలనే దేవతలుగా తీరొక్క పూవులను బతుకమ్మలుగా పేర్చి 9రోజులు పూజించే గొప్ప సంస్కృతి అన్నారు. సంస్కృతి సంప్రదాయల పై నేటితరానికి తెలపాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో కోలాటాలతో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సిఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్,ఎఐటియుసి ప్రతినిది రాజు,డిజీఎం ఫైనాన్స్ ధన లక్ష్మిబాయి,పర్చేస్ అధికారి బీమా డివైపియం వేణు సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గొన్నారు.

## సమిష్టికృషితో స్వచ్ఛత సాధ్యం

**రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి**




**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సమిష్టికృషితో స్వచ్ఛత సాధ్యమని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గురువారం గోదావరి నది పుష్కరఘాట్ వద్ద నిర్వహించిన ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాత్ నేషన్‌వైడ్ వాలంటరీ శ్రమధాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్ సంస్థ సిబ్బంది,మెప్మా సిబ్బంది హాజరై పరిశుభ్రత డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఒడ్డున ఉన్న ప్లాస్టిక్,చెత్త ఏరి వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రతా క్రమ శిక్షణ సంస్కృతిని ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఒక మైలు రాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సి ఓ లు ఊర్మిళ,శ్వేత,ప్రియ దర్శిని,వార్డు అధికారులు సానిటరీ జవాన్లు,ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ,కరుణాకర్,మహేందర్ పాల్గొన్నారు.

# నూతన సర్వీసుల మంజూరు వేగవంతం చేయండి

**సీఎండీ ముషారఫ్ ఫరూఖీ,**

**నూతన సర్వీసులు, టైటిల్ ట్రాన్స్ ఫర్, సోలార్ నెట్ మీటరింగ్, ఖఓ సూర్య ఘర్ పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష..**

**నూతన ఎల్టీఎం సర్వీసుల ఛార్జింగ్ కోసం కొత్త విధానం..**

**బైక్ పై సీఎండీ బస్తీ బాట..**

**హైదరాబాద్ :** నూతన సర్వీస్ కనెక్షన్ల కోసం పెండింగ్ లో వున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, దీని కోసం రేపు (శనివారం) ఇస్తున్న లైన్ క్లియరెన్స్ లను సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, విద్యుత్ అధికారుల ను ఆదేశించారు. గురువారం, చీఫ్ ఇంజినీర్, సూపరిం టెండింగ్ ఇంజినీర్లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో నూతన సర్వీసులు, టైటిల్ ట్రాన్స్ ఫర్, సోలార్ నెట్ మీటరింగ్, పీఎం సూర్య ఘర్ పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 593 ఎల్టీఎం ఓ (అపార్ట్మెంట్/ లే అవుట్) దరఖాస్తులు డిపార్ట్మెంట్ వద్ద పెండింగ్ లో వున్నాయి. వాటిని వెంటనే రిలీజ్ చేయాలని ఆదేశించారు. గతం లో నూతన ఎల్టీఎం సర్వీసుల ఛార్జింగ్ కోసం ఫీడర్ ను నిలిపివేసేవారని, దాని వలన సరఫరా లో ఇబ్బందులు ఏర్పడేవన్నారు. నూతన సర్వీసుల ఛార్జింగ్ కోసం ఎప్పుడు పడితే అప్పుడు సరఫరా నిలిపివేయకుండా ఉండేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినట్లు సీఎండీ తెలిపారు. దీని ప్రకారం, ఎల్టీఎం కనెక్షన్లు ఛార్జ్ చేసేందుకు గాను శనివారం లైన్ క్లియరెన్స్ ఇవ్వనున్నామని సీఎండీ తెలిపారు. సంబంధిత అధికారులు ముందుగా లైన్ క్లియరెన్స్ షెడ్యూల్ ను రూపొందించి , ఏ ప్రాంతంలో ఎంత సేపు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారో ఆ ప్రభావిత ఫీడర్ల పరిధిలోని వినియోగదారులకు తెలియజేయాలని సీఎండీ ఆదేశించారు. ఎల్సీఅ సమయం లో చెట్ల కొమ్మలు కొట్టేయడం, డీటీఆర్ ల వద్ద ఏబీ స్విచ్ ల మరమ్మతులు సైతం చేపట్టాలని సీఎండీ తెలిపారు. సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ప్రతి మంగళవారం, గురువారం నాడు సర్కిళ్ల వారీగా అత్యధికంగా సరఫరా ఫిర్యాదులు నమోదయ్యే ప్రాంతాల్లో పర్యటనలు చేస్తూ ఎల్టీ నెట్వర్క్ ను తనిఖీ లు చేయడం, స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సంస్థ పనితీరుని అడిగి తెలుసుకుంటున్నారు. దానిలో భాగంగా ఈ రోజు పాత బస్తీలోని హుస్సేనీ ఆలం, మొగల్ పురా పరిధిలోని బేహరుపియా బస్తీ, గొల్ల ఖిడికి బస్తీలోని చిన్న చిన్న గల్లీల్లో బైక్ మీద తిరుగుతూ నెట్వర్క్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ డా. నరసింహులు, మెట్రో జోన్ చీఫ్ ఇంజినీర్ శ్రీ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన కొప్పు సాయిలు ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తర్నికల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు రుక్మద్దీన్, బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్, సీనియర్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ దేవయ్య, కృష్ణ, కుమారా, రత్నం వెంకటయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి నియోజకవర్గానికి కొత్త మార్కెట్ యార్డ్



**అగ్నిధార న్యూస్ గోపాలపేట, వనపర్తి జిల్లా:** వనపర్తి నియోజకవర్గంలోని గోపాలపేట, రేవల్లి, ఏదుల మండల రైతుల సౌకర్యార్థం కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తాను చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం స్పందించిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## సవాయిగూడెంలో విశ్వకర్మ యోజన కిట్ల పంపిణీ




**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద వనపర్తి పట్టణం పోస్టాఫీసు వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కిట్ల పంపిణీ జరిగింది. సవాయిగూడెం గ్రామానికి చెందిన కమ్మరి నరేష్‌కు కార్పెంటర్ కిట్‌తో పాటు లక్ష రూపాయల రుణం మంజూరైంది. అలాగే 21వ వార్డు చెందిన గోర్ల నరసింహ మేస్త్రికి కూడా కిట్ అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మ పథకం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమైనదని,ఇంతవరకు లేని విధంగా పేదలకు ఉచిత కిట్లు, రుణ సాయం అందుతున్నదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా పేదలకు ఉపయోగపడుతున్నాయనివారు కొనియాడారు.

## ఏ టి సి సెంటర్ సందర్శన

**రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ టి సి సెంటర్‌లను ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం రామగుండం ఏటీసీ సెంటర్ను ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పరిశీలించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రామగుండం ప్రాంతానికి ఈ ఏటిసి సెంటర్ ఎంతో మేలు చేస్తుందని, భవిష్యత్తులో ఈ సెంటర్ ద్వారా మరిన్ని సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు....

# వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి , సెప్టెంబర్ 25:-** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టరేట్ నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ......**

జిల్లాలో ఉన్న74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు 15శాతం ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకశాతం 5శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు. జిల్లాలో గౌడ కులస్థులకు షాపు నెం. లను, ఎస్సీలకు షాపు నెం. లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారు. జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 1,2025 నుంచి నవంబర్ 30,2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని, ప్రతి షాపు కు రూ.3 లక్షల తిరిగి ఇవ్వబడని, దరఖాస్తు రుసుముతో



దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వికరణ మొదలైన అంశాల షెడ్యుల్ ను అబ్కారీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ శాఖ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మండల రవీందర్, ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, తదితరులు పాల్గోన్నారు.

# ఇక తెలంగాణ తల్లి ఫ్లైఓవర్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్టాండింగ్ కమిటీ బుధవారం తీసుకున్న కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు తల్లి ఫ్లైఓవర్‌ను 'తెలంగాణ తల్లి ఫ్లైఓవర్'గా పేరు మార్చాలని సిఫారసు చేసిన తీర్మానించింది. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతలో జరిగిన సమావేశంలో 14 అజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ పేరు మార్పును రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. 1990ల చివరలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉండేవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సెక్రటేరియట్ వద్ద రోజూ జరిగే ట్రాఫిక్ జామ్‌లు ప్రజలను ఇబ్బంది పెట్టేవి. దీని నుంచి ఉపశమనం కలిగించడానికి 1997లో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. రూ.50 కోట్లు ఖర్చు అంచనా వేశారు. సెక్రటేరియట్ పాత గేట్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్ వరకు 2.3 కిలోమీటర్ల పొడవుతో, ఇది హైదరాబాద్‌లోని అతి పొడవైన ఫ్లైఓవర్‌గా రూపొందించారు. నిర్మాణం సమయం లో, అంబేడ్కర్ విగ్రహాన్ని తాత్కాలికంగా తరలించడం, స్లిప్ రోడ్లు నిర్మించడం వంటి సవాళ్లు ఎదుర్కొన్నారు. ఫలితంగా ప్రాజెక్ట్ 7 సంవత్సరాలు ఆలస్యమైంది.చివరకు 2005 జనవరి 22న, కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. ఆయనే దీనికి 'తెలుగు తల్లి ఫ్లైఓవర్' అనే పేరు పెట్టారు, ఇది తెలుగు సంస్కృతి, తల్లి గౌరవానికి ప్రతీకంగా నిలిచింది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం 50 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. అప్పటి నుంచి హైదరాబాద్ రవాణా వ్యవస్థలో కీలక భాగంగా మారింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 'తెలుగు తల్లి' పేరు మార్చాలని డిమాండ్ గట్టిగా వినిపించింది. ఇప్పుడు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ తీర్మానం చేసింది. బుధవారం



జరిగిన సమావేశంలో 14 అజెండా అంశాలు 10 టేబుల్ ఐటమ్‌లు చర్చించారు. అందులో పేరు మార్పు ప్రధానమైనది. కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం సిఫారసు చేశారు. ఈ నిర్ణయం త్వరలోనే అమలులోకి వస్తుందని అధికారులు తెలిపారు. మేయర్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ, "ఈ నిర్ణయం తెలంగాణ ప్రజల గౌరవాన్ని పెంచుతుంది. హైదరాబాద్‌లోని ప్రతి నిర్మాణం మన రాష్ట్ర చరిత్రను స్మరించాలి" అని అన్నారు. మరోవైపు, ఈ ఫ్లైఓవర్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఫ్లైఓవర్ రెండు వైపులా ఆర్చ్‌లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆర్చ్‌లు తెలంగాణ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే డిజైన్‌తో ఉంటాయని చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు రూ.5 కోట్లు కేటాయించారు. పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ చర్యలు ఫ్లైఓవర్‌ను కేవలం రవాణా మార్గంగా కాకుండా, టూరిస్ట్ స్పాట్‌గా మారుస్తాయి. ఈ సమావేశంలో రైతీబౌలి- నానల్‌నగర్ జంక్షన్ వద్ద మల్టీ-లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి 398 కోట్ల రూపాయలు కేటాయించారు. రసూల్పురాలో జ-షేప్ ఫ్లైఓవర్‌కు 150 కోట్ల రూపాయలు ఆమోదం తెలిపారు.

# ట్రాఫిక్ రద్దీ తగ్గించి పండుగను సంతోషంగా జరుపుకుందాం

**ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**సిద్దిపేట :** పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటించాలిరోడ్డుకు వచ్చిపోయే ప్రజలకు ఇబ్బందికరంగా షాపుల యజమానులు బోర్డులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దు.షాపుల ముందు డీజే బాక్సులు పెట్టవద్దుడిజె సౌండ్, సౌండ్ పొల్యూషన్ వల్ల ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దు.షాపింగ్ మాల్ ఇతర షాపుల యజమానులు తాత్కాలికంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలి, ట్రాఫిక్ నియంత్రణ గురించి పెద్దపెద్ద షాప్ ల వద్ద సెక్యూరిటీ గార్డును పెట్టుకోవాలిసిద్దిపేట ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్.దసరా, బతుకమ్మ పండుగ సందర్భంగా భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున ఆలయాలు, షాపింగ్ మాల్స్, మార్కెట్లు, రోడ్లపైకి వస్తారు. ఈ సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రజలందరూ సహకరించి, స్వీయ క్రమశిక్షణ పాటిస్తేనే ఈ రద్దీని సులభంగా నియంత్రించవచ్చు. అడ్డదిడ్డం గా వాహనాలు పార్క్ చేస్తే:ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. అత్యవసర సేవలకు ఆటంకం కలుగుతుంది. వాహన దారులకే ఇబ్బందులు వస్తాయి.వాహనాలను ప్రత్యేకంగా గుర్తించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే పార్క్ చేయండి.రహదారుల మధ్యలో, మార్కెట్ రోడ్లలో, దేవాలయాల సమీపంలో వాహనాలు అడ్డుగా నిలపకండి.ట్రాఫిక్ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించండి.అత్యవసర వాహనాలకు అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు మొదలైనవి వెంటనే దారి ఇవ్వండి.



ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు:పాత బస్టాండ్, సుభాష్ రోడ్డుకు కేవలం బైకులు మాత్రమే అనుమతి. ఆటోలు, కార్లకు ప్రవేశం లేదు.పుష్పాంజలి ఎక్స్ రోడ్డు, సుభాష్ రోడ్డుకు బైకులకే అనుమతి. ఫోర్ వీలర్స్, ఆటోలు అనుమతి లేదు.మార్కెట్, మాంగల్య షాపింగ్ మాల్ వరకు కేవలం బైకులు మాత్రమే వెళ్లవచ్చు. ఆటోలు, కార్లు నిషేధం.సంతోషిమాత ఆలయం, సుభాష్ రోడ్డు వైపు బైకులు మాత్రమే అనుమతి.బురుజు, సుభాష్ రోడ్డు మార్గం కేవలం బైకులు మాత్రమే వాడాలి. ఇరువైపులా కార్లు, ఆటోలు అనుమతి లేదు.ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు ఉదయం 10 గంటల లోపు సరుకులు దిచ్చుకోవాలి . తిరిగి రాత్రి 8 గంటల తర్వాత మాత్రమే ప్రవేశం ఉంటుంది. ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో ముందడుగు వేస్తేనే పండుగ సమయాన్ని సుఖశాంతులతో గడపవచ్చు సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య సిబ్బంది మహిళలు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మల సీజన్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని తెలంగాణ యాసలో పాటలు పాడారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బతుకమ్మకు పూజలు చేసి బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల భారతి ఇందిరా శైలజ శ్యామల శ్రీలత మెటీరియ కృష్ణవేణి మల్లీశ్వరి పుష్పలత కృష్ణవేణి పుష్పలత హేమలత శ్రీలత సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారాహ స్వామి హుండీ లెక్కింపు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** శ్రీ ఆది వరాహ స్వామి దేవస్థానం కమాన్పూర్ గ్రామము మండలం పెద్దపల్లి జిల్లా యందు ఈరోజు హుండీ లెక్కింపు చేయగా రూపాయలు 7,61, 764/- వచ్చినవి వెండి బంగారము ఏమియు వెళ్ళలేదు ఇట్టి హుండీలు (తేదీ 26-3-2025 నుండి తేదీ 25-9-2025) ఆరు మాసములకు (ఇందులో ఉగాది పర్వదినము శ్రీ వరాహ స్వామి జయంతి ఉత్సవములు కలుపుకొని) వెల్లినవి ఇట్టి హుండీలు విప్పి లెక్కించినప్పుడు దేవాదాయ శాఖ పరిశీలకులు పి.సత్యనారాయణ కార్యనిర్వాహణాధికారి కమాన్పూర్ పోలీస్ శాఖ సిబ్బంది మరియు శ్రీ లక్ష్మీనరసింహ సేవ ట్రస్ట్ కార్యదర్శి ప్రేమలత గారి సభ్యులు భక్తులు ఆలయ అర్చక సిబ్బంది ఇట్టి లెక్కింపులో పాల్గొన్నారు.ఆలయ కాంతరెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ బాలికల కళాశాల లో బతుకమ్మ సంబరాలు



**అగ్నిధారన్యూస్ కరీంనగర్** గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి గౌరమ్మకు మొక్కి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్మల మాట్లాడుతూ... ప్రకృతిలో లభించే పువ్వులనే దైవంగా భావించి, గౌరమ్మగా మొక్కే గొప్ప సంస్కృతి తెలంగాణాకు మాత్రమే సాధ్యం అన్నారు.ఈ పూల పండుగను ఉద్దేశించి జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా. జి. వెంకటరాజిరెడ్డి మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబించే బతుకమ్మ పండుగను ఆడబిడ్డలందరూ తీరొక్క పూలను తెచ్చి బతుకమ్మను పేర్చి ఆనందోత్సవాలతో జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలింటీర్స్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చిన ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి శాసనసభ్యులు విజయరామణారావు ఆదేశాలు మేరకు సబ్బితం గ్రామపంచాయతి లో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గ్రామ రైతులకు యూరియా కొరత ఉన్నదని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే స్పందించి 15 టన్నుల యూరియను పంపించడం జరిగింది పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాజీ సర్పంచ్ చందా శంకర్, గుమ్మడి ప్రసాద్, నూనె రమేష్, కీర్తి హరీష్, కిష్టయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎఫ్ ప్రతిపాదనలు జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఆధీనంలో పనిచేయుచున్న దాదాపు 1,600 మంది ఉపాధ్యాయుల జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్ మరియు ఫైనల్ పేమెంట్ జిల్లా విద్యాధికారి కార్యాలయం ద్వారా కాకుండా నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డి కి పిఆర్టీయూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డిలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే జీవో ఎంఎస్ నెంబర్ 40 ప్రకారం ప్రధానోపాధ్యా యులు మరియు మండల విద్యాధికారుల మంజూరు చేసిన జిపిఎఫ్ లోన్స్ మరియు పార్ట్ ఫైనల్స్ ప్రతిపాదనలు నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని వారు తెలిపారు

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com